తీన్మార్
తెలుగు దినపత్రిక

# నిరంకుశ సవరణ!

ప్రధాని మోడీ ప్రభుత్వం పార్లమెంటును ఎందుకు ఉపయోగించుకొంటున్నదో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) ఎన్నికల కమిషనర్ల (ఇసిలు) (నియామకం, సర్వీసు నిబంధనలు) చట్టం సవరణ బిల్లును ఆమోదింప చేసుకొన్న తీరును గమనిస్తే అర్థమవుతుంది. మొన్న రాజ్యసభ ఆమోదించిన బిల్లు ప్రకారం వీరి నియామకాల్లో భారత ప్రధాన న్యాయమూర్తి పాత్రకు ఎటువంటి అవకాశం వుండదు. కేవలం ప్రధాని, ఒక కేంద్ర మంత్రి, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత లేదా అతి పెద్ద ప్రతిపక్ష నేత వుండే కమిటీ సిఫారసు మేరకే వీరి నియామకాలు జరుగుతాయి. ఈ చట్ట సవరణకు ముందు కేంద్ర ప్రభుత్వం సిఫారసుపై రాష్ట్రపతి ఈ నియామకాలను జరిపేవారు. అప్పటికీ ఇప్పటికీ వచ్చిన తేడా ఏమిటో అర్థం కానిది. ఇందు కోసం పాత చట్టానికి ఒక సవరణను తెచ్చారన్నదే కొత్త విషయం తప్ప ఎన్నికల కమిషనర్ల నియామక రీతిలో ఇతరత్రా వస్తున్న మార్పు అంటూ ఏమీ వుండదు. ఈ మాత్రం దానికి కొత్తగా ఎందుకు ఈ చట్ట సవరణను తీసుకు రావలసి వచ్చింది అనేది కీలకమైన ప్రశ్న. గత మార్చిలో సుప్రీం కోర్టు ఇచ్చిన అత్యంత ప్రజాస్వామికమైన తీర్పే ఇందుకు కారణమని బోధపడుతున్నది. ఆ తీర్పులో అప్పటి వరకు జరుగుతున్న సిఇసి, ఇసిల నియామకం తీరును సుప్రీం కోర్టు తీవ్రంగా విమర్శించింది. దేశంలో ఎన్నికలను ఒక స్వతంత్రమైన కమిషన్ నిర్వహించాలని రాజ్యాంగ సభ చర్చల్లో ఏకాభిప్రాయం ఏర్పడిందని జస్టిస్ కెఎం జోసెఫ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఆ తీర్పులో పేర్కొన్నది. ఈ కమిషన్‌కు జరుగుతున్న నియామకాల తీరు దాని స్వతంత్రతను ప్రతిబింబించడం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ పద్ధతి రాజ్యాంగ మౌలిక విలువలను, ప్రజాస్వామ్య చైతన్యాన్ని, చట్టబద్ధతను కాలరాస్తున్నదని స్పష్టం చేసింది. ఎన్నికల కమిషనర్ల నియామక అధికారాలు పూర్తిగా ప్రభుత్వం చేతిలో వుండడం దుష్ఫలితాలను ఇస్తుందని కూడా వ్యాఖ్యానించింది. అరుణ్ గోయెల్‌ను మెరుపు వేగంతో 24 గంటల్లో ఇసిగా నియమించిన తీరును రాజ్యాంగ ధర్మాసనం 2022 నవంబర్‌లో జరిపిన విచారణలో తూర్పారబట్టింది. గోయెల్ నియామక ఫైలును సమర్పించాలని కేంద్రాన్ని ఆదేశించింది. పార్లమెంటు చేసే చట్టానికి లోబడి రాష్ట్రపతి నిర్ణయం మేరకు ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలని రాజ్యాంగం 324 (2) అధికరణ నిర్దేశిస్తున్నది. అయితే పార్లమెంటు అంత వరకు ఎటువంటి చట్టం చేయలేదన్న సందును వినియోగించుకొని కేంద్ర ప్రభుత్వమే తన ఇష్టం వచ్చిన వారిని సిఇసిగా నియమిస్తూ ఒక తంతు మాదిరిగా దేశంలో ఎన్నికల నిర్వహణను జరిపిస్తూ వచ్చింది. గత మార్చి నాటి తీర్పులో సుప్రీం కోర్టు మొదటి సారిగా దీనికి స్వస్తి చెప్పే ప్రయత్నం చేసింది. పార్లమెంటు చట్టం చేసే వరకు ఎన్నికల కమిషన్ నియామకాలను ప్రధాని, ప్రతిపక్ష నేత లేదా ప్రతిపక్షంలోని అతి పెద్ద పార్టీ నేత, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ సిఫారసు మేరకు జరపాలని ఆ తీర్పులో రాజ్యాంగ ధర్మాసనం నిర్దేశించింది. అలా జరగడం వల్ల పాలక పక్ష స్వార్థానికి ఈ నియామకాల తీరు బలి కాకుండా వుంటుంది. వీలైనంత మేరకు సమర్థులైన వ్యక్తులు సిఇసిలుగా, ఇసిలుగా నియమితులై దేశంలో ఎన్నికల నిర్వహణ నిష్పక్షపాతంగా, లోపరహితంగా జరిగి ప్రజాస్వామ్యానికి మేలు కలుగుతుంది. ప్రధాని మోడీ ప్రభుత్వం ఈ తీర్పుతో తీవ్ర అసంతృప్తి చెంది పార్లమెంటు చట్టం అనే దాని ముసుగులో తన స్వప్రయోజన కాండకు ఎటువంటి విఘాతం లేని రీతిలో ఈ నియామకాలు కొనసాగేటట్టు చేసుకోదలచింది. అందుకే తాజా సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లులో సూచించిన ప్రకారం సిఫారసుల కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి పాత్ర వుండదు. ప్రధాని, ఒక కేంద్ర మంత్రి, ప్రతిపక్ష నేతతో ఏర్పాటయ్యే ముగ్గురు సభ్యుల కమిటీలో ఇద్దరు సభ్యుల అభిప్రాయం మెజారిటీ అభిప్రాయమవుతుంది. ప్రతిపక్ష నేతను మినహాయిస్తే మిగతా ఇద్దరు కేంద్ర పాలకులే అవుతారు. అందుచేత వారిదే పైచేయి అవుతుంది. పూర్వపు నియామక విధానంలో కేంద్రం కోరుకొన్న వారిని సిఇసిగా, ఇసిలుగా ఏ విధంగానైతే నియమించుకొంటూ వచ్చిందో సవరణ చట్టం ద్వారా ఏర్పాటయ్యే సిజెఐ రహిత కమిటీ ద్వారా కూడా కేంద్ర పాలకుల అభీష్టమే నెరవేరుతుంది. ఆ విధంగా పార్లమెంటు చేత కూడా తమ నిరంకుశత్వానికే ఆమోద ముద్ర వేయించుకోడం ఈ సవరణ బిల్లు ప్రధాన ఉద్దేశమని బోధపడుతున్నది. ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పార్లమెంటు ద్వారా వమ్ము చేయించిన ఘనత ఈ విధంగా ప్రధాని మోడీ ప్రభుత్వానికి దక్కింది. అరుణ్ గోయెల్‌ను మెరుపు వేగంతో 24 గంటల్లో ఇసిగా నియమించిన తీరును రాజ్యాంగ ధర్మాసనం 2022 నవంబర్‌లో జరిపిన విచారణలో తూర్పారబట్టింది. గోయెల్ నియామక ఫైలును సమర్పించాలని కేంద్రాన్ని ఆదేశించింది. పార్లమెంటు చేసే చట్టానికి లోబడి రాష్ట్రపతి నిర్ణయం మేరకు ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలని రాజ్యాంగం 324 (2) అధికరణ నిర్దేశిస్తున్నది. అయితే పార్లమెంటు అంత వరకు ఎటువంటి చట్టం చేయలేదన్న సందును వినియోగించుకొని కేంద్ర ప్రభుత్వమే తన ఇష్టం వచ్చిన వారిని సిఇసిగా నియమిస్తూ ఒక తంతు మాదిరిగా దేశంలో ఎన్నికల నిర్వహణను జరిపిస్తూ వచ్చింది. గత మార్చి నాటి తీర్పులో సుప్రీం కోర్టు మొదటి సారిగా దీనికి స్వస్తి చెప్పే ప్రయత్నం చేసింది. పార్లమెంటు చట్టం చేసే వరకు ఎన్నికల కమిషన్ నియామకాలను ప్రధాని, ప్రతిపక్ష నేత లేదా ప్రతిపక్షంలోని అతి పెద్ద పార్టీ నేత, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ సిఫారసు మేరకు జరపాలని ఆ తీర్పులో రాజ్యాంగ ధర్మాసనం నిర్దేశించింది.

# బోగారం వద్ద మినీ ట్రావెల్ బస్సు బోల్తా

- తృటిలో తప్పిన పెను ప్రమాదం
- డ్రైవర్ తో సహా 13 ప్రయాణికులు..
- పలువురికి గాయాలు....
- చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రి తరలింపు










భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే జిల్లాలోని రామన్నపేట మండలం, బోగారం గ్రామం వద్ద టైర్ పగిలి మినీ ట్రావెల్ బస్సు బోల్తా పడడంతో 14 మందికి గాయాలయ్యాయి. ప్రయాణికులు సిద్దిపేట జిల్లాకి చెందిన 14 మంది వీరు సిద్దిపేట నుండి అరకు టూర్ లో భాగంగా వెళ్లే క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. గాయలైన వారిని రామన్నపేట ఏరియా ఆసుపత్రి కి తరలించారు. గాయలైన వారిలో బి.బాలరాజు, వైకుంఠం, బి.అశోక్, జి.కృష్ణ, టి.ప్రవీణ్, ఎండీ.అక్బర్ బాషా, జి.సుభాష్, సీహెచ్.దేవేందర్, పి.అనందన్, టి.పరుషారాములు, డి.నర్సింహా, బాలరాజు, దేవరాజులు ఉన్నారు.

# పార్లమెంటు సభ్యులపై సస్పెన్షన్ విధించడం అప్రజాస్వామికం

- పార్లమెంటుపై దాడికి బిజేపి బాధ్యత వహించాలి
- సిపియం ఆద్వర్యంలో నిరసన




భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): భారత పార్లమెంటుపై జరిగిన దాడికి వివరణ కోరిన ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు 146 మందిని సస్పెన్షన్ కు గురిచేయడం బిజేపి ప్రభుత్వ నిరంకుష వైకరికి నిదర్శనమని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. ప్రతిపక్ష పార్టీల సస్పెన్షన్ ఎత్తివేయాలని స్థానిక సుభాష్ సెంటర్లో సిపియం ఆద్వర్యంలో నల్ల బ్యానర్ తో నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భారత పార్లమెంటుపై స్మోక్ క్యానర్లతో దాడి చేసి గందరగోళం సృష్టిస్తే దీనికి కారణమైన బిజేపి యంపిని బర్త్ రఫ్ చేయాలని ప్రజాస్వామ్యయుతంగా ప్రశ్నించిన పార్లమెంటు సభ్యుల నోరు నొక్కి ఏకపక్షంగా చట్టాలను అమలు చేస్తూ నియంత పాలన మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. కొత్త పార్లమెంటులో కూడా బద్రతావైఫల్యం డొల్లతనం బయటపడిందన్నారు. అదే నిజంగా ఉగ్రమాదులయింటే పార్లమెంటు సభ్యుల ప్రాణాలు ఉండేవా అని ప్రశ్నించారు. దాడి చేసిన వారికి బిజేపి యంపి పాసులు ఇచ్చి ఉసిగొల్పాడు కాబట్టే బిజేపి మౌనంగా ఉంటూందని అదే వేరే వారు చేసి ఉంటే దేశంలో పెద్ద అలజడి సృష్టించేది అని అన్నారు. భారత రేజ్లర్లపై లైంగిక వేదింపులకు పాల్పడిన బ్రిష్ బూషన్ లాంటి వారిని కాపాడుకుంటూ ప్రజల పక్షాన మాట్లాడేవారిపై కక్షగట్టడం ఏంటని ప్రశ్నించారు. పార్లమెంటుపై దాడికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి హెూంమంత్రి అమీత్ షా రాజీనామ చేయాలని లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ఐలు జిల్లా కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి, మండల నాయకులు బోయిని ఆనంద్, గాదె నరేందర్, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, కల్లూరి నగేష్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, పిట్టల శ్రీనివాస్, గంటేపాక శివ కుమార్, ఎర్ర కాటమయ్య, బావండ్లపల్లి సత్యం, మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, దోమలపల్లి నర్సింహ్మా, శ్రీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాలకీడు మండల కమిటీ ఎన్నిక





పాలకవీడు, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల అంజలి స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాలకవీడు మండల మహాసభ నిర్వహించి నూతన కార్యవర్గంన్ని ఎన్నికున్నారు. మండల అధ్యక్షులుగా రెడ్డిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కట్టెల వీరయ్య, ఉపాధ్యక్షులుగా యరగని రామానుజం, మహిళ ఉపాధ్యక్షురాలు తాళ్లూరి రమాదేవి, కోశాధికారి వరప్రసాద్, కార్యదర్శులు శ్రీరాం, నాగార్జున, నవీన్, ఆడిటర్ గా సైదులు, అకాడమీక్ సెల్ కన్వీనర్ గా వెంకటేశ్వర్లు, వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రిక కన్వీనర్ గా పునాటి వెంకటేశ్వర్లు, మహిళ కమిటీ కన్వీనర్ గా హారతి లను ఎన్నికున్నారు. ఎన్నికల అధికారిగా సాంబయ్య వ్యవరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం

- పెండింగ్ కేసులు పరిష్కరించుకోవాలని సూచన



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ.జయరాజు ఈ నెల 30 నా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై జిల్లాలోని న్యాయమూర్తులు, సివిల్, ట్రాఫిక్ పోలీసు వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యాక్రమము లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై న్యాయమూర్తులు, పోలీసు యంత్రాంగం కృషి చేయాలని, ఈ జాతీయ లోక్ ఆదాలత్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలో తేది 30.12.2023 రోజున నిర్వహించబడుతుందని, ఇట్టి లోక్ ఆదాలత్



లలో రాజీ పడదగు అన్ని క్రిమినల్, సివిల్ కేసుల, భూ సేకరణ, ట్రాఫిక్ చాలాన కేసులలోని కక్షిదారులు, ఇతరులు అనగా టెలిఫోన్, బ్యాంకు వారికి ఋణ బకాయి చెల్లింపుల వివాదాలను పరిష్కరించుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రగతికి, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని తెలిపారు. ఆయా కోర్టుల పరిధిలలో ప్రి సిట్టింగ్స్ కూడా ఏర్పాటు చేసి కేసుల త్వరిత పరిష్కానికి కృషి చేస్తున్నట్లు తెలిపి, సమావేశములో పాల్గొన్న న్యాయమూర్ధులకు, పోలీసు వారికి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి కె.దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి.కవిత, యాదాద్రి భువనగిరి, సివిల్ మరియు ట్రాఫిక్ పోలీసులు, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్.జైపాల్, జి.శంకర్ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రామన్నపేట, ఆలేరు, చౌటుప్పల్ న్యాయమూర్తులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో బిఆర్ఎస్ కు భారీ షాక్



- కాంగ్రెస్ లో చేరిన ఎన్నారం ఎంపీటీసీ ఏనుగు పుష్ప

రామన్నపేట, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): రామన్నపేటలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. మండలానికి చెందిన ఎన్నారం ఎంపీటీసీ ఏనుగు పుష్ప వెంకట్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎంపీటీసీకి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, మాదూరి జ్యోతి, ఎండి రేహన్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీరేశాన్ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన వేముల వీరేశంను రామన్నపేట మండలం, కొమ్మయిగుడెం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త,కాంగ్రెస్ నాయకులు మారేపల్లి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చం తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ కునురు కృష్ణ గౌడ్, నాయకులు గురజాల అంజిరెడ్డి, ఎర్ర శేఖర్ గౌడ్, బోయపల్లి మల్లేష్, గురజాల మహేష్ రెడ్డి, మోటే మారయ్య, వీరమల్ల సత్యనారాయణ, లింగస్వామి, కొండగడప శివ, వీరమల్ల రామ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ రెయిన్బో స్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్బో పాఠశాల యందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఏర్షద్ అహ్మద్ మాట్లాడుతూ అన్ని మతాలను సమానంగా ఆదరిస్తూ మంచి నడవడిక తో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. సర్వ మతాల సారం అయిన మానవత్వంతో జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాంటా క్లాజ్ వేషధారణ విశేషంగా ఆకట్టుకుంది. అలాగే కేక్ కటింగ్ చేసి ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ పాపారావు, అకాడమిక్ ఇంచార్జ్ ఇంతియాజ్ అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఐఎన్టియుసి మండల అధ్యక్షుని ఎన్నిక

- అధ్యక్షులు గా అమరారపు సుధీర్ కుమార్



పాలకవీడు, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): విద్యుత్ ఐ ఎన్ టి యు సి, సెక్షన్ 327, పాలకీడు మండలం అధ్యక్షుడిగా అమరారపు సుధీర్ కుమార్ పాలకీడు మండలంలో ఏకగ్రీవగా ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యల పైన యూనియన్ బలోపేతంపై నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవి.సురేష్, ధర్మారావు, రంగారావు, కందిబండ వెంకటేశ్వర్లు, చిట్యాల మోషయ్య, సైదా రాజు, రవికుమార్, తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు.

# మనం అనుకున్న మంచి రోజులు వచ్చాయి

- నన్ను నమ్మి ఇన్నిరోజులు నాకు అండగా నిలిచారు
- తన గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలు గుండెల్లో పెట్టుకుంటా
- త్వరలోనే ఆరు గ్యారెంటీలు అమలు
- రెవెన్యూ ,గృహ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇటీవల జరిగిన ఎన్నికలో పాలేరు నుండి ఘన విజయం సాధించి మంత్రి పదవి చేపట్టిన తరవాత మొదటిసారి పాలేరు నియోజకవర్గ స్థాయిలో అధికారిక కార్యక్రమానికి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై కళ్యాణలక్ష్మి, షాధి ముబారక్, విద్యుత్ శాఖ సంబధిత చెక్కులను నాలుగు మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తన మీద నమ్మకంతో నా మాటకు ఎదురు బదులు ఇవ్వకుండా నేను చెప్పిన విధంగా నడుచున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా హాట్ కామెంట్స్ చేసారు. ఎన్ని శక్తులు ఎదురైన, ఎన్ని కుట్రలు పన్నినా మీ అందరి దీవెనలతో గెలిచానన్నారు.
ఎన్నికల సమయంలో అనేక గ్రామాల్లో ఇచ్చిన వాగ్దానాలు త్వరలోనే పూర్తి చేస్తాను. అనేక మంది ధరణి తో ఇబ్బందులు పడుతున్నారు. నమ్ముకున్న ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటా ప్రతి ఇంటికి ఆరు గ్యారెంటీలు తీసుకొని వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను నెరవేర్చుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో మంత్రుల అద్వర్యం లో ప్రతి గ్యారెంటీ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో కొంతమంది అనేక కేసులు పెట్టారు. వాటన్నింటినీ పరిష్కరిస్తాను, ఆరు గ్యారెంటీ లను వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పాము ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి రెండు మూడు రోజుల్లో తీపి వార్త వింటారు. ఆరు కోట్ల డెబ్బై ఒక్క లక్షల కోట్ల అప్పులు చేసింది గత ప్రభుత్వం ఇరవై నాలుగు గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పిన గత ప్రభుత్వం81 వేల కోట్ల అప్పులు చేసి ఒప్పచెప్పింది. ఎన్ని అప్పులు మా నెత్తిన పెట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం గతంలో ఆగి పోయిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించాం ఏ ఒక్క అధికారికి డబ్బులు తీసుకుని పోస్టింగ్ లు ఇవ్వం ప్రజల నుంచి అధికారులు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పని చేయాలి. నన్ను నమ్ముకున్న ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకోను, ప్రజలు కోరుకునే ఇందిరమ్మ రాజ్యం కోసం అధికారులు కలిసి పనిచేయాలి. ఎన్నికల వరకే రాజకీయాలు, మేము కానీ మా పార్టీ నాయకులు కక్ష పూరిత చర్యలకు పాల్పడం అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రుర్బన్ పథకం కింద చౌటుప్పల్ లో ఎక్కువ పనులు పూర్తి

- కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): రుర్బన్ పథకం క్రింద చౌటుప్పల్ క్లస్టర్లో 256 పనులు చేపట్టి 157 పనులను పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు. శనివారం నాడు కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రుర్బన్ సమీక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొని పనులను సమీక్షించారు. చౌటుప్పల్ క్లస్టర్ లో రుర్బన్ క్రింద క్లస్టర్ కమ్యూనిటీ హాల్సు, షీప్ మార్కెట్ యార్డులు, అర్బన్ లంగ్ స్పేస్, గ్రామ సంతలు, గ్రామ పంచాయితీ బిల్డింగ్స్, అదనపు తరగతి గదులు, సోలార్ విద్యుత్ ప్యానెల్స్, మహిళా సంఘాలకు సంబంధించి చేనేత మగ్గాల నిర్వహణ, సిల్క్ రీలింగ్ తదితర 157 పనులను పూర్తి చేసి జియోట్యాగింగ్ చేయడం జరిగిందని, వీటికి సంబంధించి పనులు పుర్తి అయినట్లుగా ధృవీకరణ పత్రాలను ఈనెల 31 లోగా సమర్పించాలని, అదే విధంగా పురోగతిలో వున్న 99 పనులను కూడా ఈనెల 31 లోగా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి అయిన వాటికి పనులు చేపట్టక మందు, చేపట్టిన తరువాత, జరుగుతున్నప్పుడు 3 రకాల ఫోటోలను పంపాలని తెలిపారు. ముఖ్యంగా పంచాయితీరాజ్ శాఖకు చెందిన పనులు వెనుకబడివున్నాయని, పనులను వెంటనే పూర్తి చేయాలని, రుర్బన్ పనులకు సంబంధించిన 11 శాఖల పనులను అధికారులను పూర్తి చేయాలని ఆదేశించారు. కైతాపూర్ గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణానికి స్థలం సేకరించాలని సంబంధిత ఎంపిడిఓ, పంచాయితీ రాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణయ్య, అధికారులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

- ఆలయ చరిత్రలో రెండోసారి స్వామివారి ఉత్తర ద్వార దర్శనం
- పాల్గొన్న మంత్రి తుమ్మల, ప్రభుత్వ విప్ బీర్ల, జిల్లా కలెక్టర్ హేమంత్





యాదగిరిగుట్ట, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరిగాయి. ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఆలయ చరిత్రలో రెండోసారి స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం 6 గంటల 42 నిమిషములకు శ్రీ స్వామి వారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు ఇతర అర్చక బృందం వేదమంత్రోచ్చారణల మధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దంపతులు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారు తిరువీధి సేవ నిర్వహించగా భక్తులు దర్శించుకుని తరించారు.

# పెన్నా సిమెంట్ వారిచే 38వ సేఫ్టీ మైన్స్ వార్షికోత్సవ వేడుకలు

- మైన్స్ సేఫ్టీ వీక్ అబ్జర్వేన్స్ 2023




పాలకవీడు, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): నల్లగొండ జిల్లా, దామచర్ల మండలంలో ఉన్న పెన్నా సిమెంట్ 38వ సేఫ్టీ మైన్స్ వార్షికోత్సవాలు శనివారం నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న ఎస్వీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో ఉన్న సుమారు 67 మైన్స్, జనరల్, 27 కంపెనీల అధికారులు ఉద్యోగస్తులు, 20 మంది ఇతర డీజీఎంఎస్ అధికారులు, డైరెక్టర్ జనరల్ మైన్స్ దన్బాద్ నుంచి హాజరైనారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్.రామచందర్ సెక్రటరీ, డిజి ప్రభాస్ కుమార్, డీజీఎస్ పోశన్ ప్రసాద్ సింగ్, పెన్నా సిమెంట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్, ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, మైన్స్ ఏజెంట్, పెన్నా సిమెంట్ ప్లాంట్ హెడ్ షేక్ మహబూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనులలో పని చేసే వారంతా భద్రతా పరికరాలను తప్పనిసరిగా ధరించి భద్రతతో కూడిన పని విధానాన్ని అవలంబిస్తే ప్రమాదాలు జరిగే ఆస్కారమే ఉండదని వారు తెలియజేశారు. ఇట్టి వార్షికోత్సవ కార్యక్రమము లో కార్యక్రమంలో సాంస్కృతి కార్యక్రమాలు, నృత్యాలు పాటలతో అలరించారు. పెన్నా ఫ్యాక్టరీ ఉద్యోగులకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అధికారులు ఉద్యోగులు వర్కర్స్ తదితరులు సుమారుగా 500 మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# అన్ని రంగాలలో యువత ముందుండాలి

- గట్టు నిఖిల్





తుర్కపల్లి, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): అన్ని రంగాలలో యువత ముందుండాలని తుర్కపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ అన్నారు. మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో శనివారం గుంటి శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన కిరణ షాప్ ను గుట్టు తేజస్వి నిఖిల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాదాపురం ఉప సర్పంచ్ సీతరాజు, వార్డ్ మెంబర్ మహేష్, పుల్లెల లక్ష్మణ్, గుంటి సాయి కుమార్, రాగుల మహేష్, పొంగల బాలకృష్ణ, అల్వాల మహేష్, అల్వాల బాలకృష్ణ, దాసరి గురు ప్రసాద్, జూపల్లి బన్నీ, జూపల్లి శశి, రాగుల నాగరాజు, కుంభం రామ్ రెడ్డి, దాసరి కార్తీక్, ఇంద్రపాల గిరి, దండబోయిన పోచమల్లు, జూపల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటికి భక్తులతో పోటెత్తిన ఆలయాలు



నేరేడుచర్ల, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని మండలంలోని వైష్ణవాలయాలు భక్తులతో పోటెత్తాయి. శనివారం తెల్లవారుజాము నుండి ఏకాదశి ప్రారంభం అవటంతో వనికించే చలిని సైతం లెక్కపెట్టకుండా తల స్నానాలు చేసి భక్త మహాజనలు అలయాలని చేరుకున్నారు. నేరేడుచర్ల మండలం, దిర్శించర్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో, నేరేడుచర్ల పట్టణంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు అన్నం బొట్ల ఫణి కుమార్ శర్మ, కోరిన కోర్కెలు తీర్చాలని, అంతా శుభం కలగాలని భక్తిశ్రద్ధలతో భక్తులు కోరుకున్నారు. నేరేడు చర్ల పట్టణంలో శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో ఆలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివయ్య శాస్త్రి, మరిగంటి ఉపేంద్ర చార్యులు, నల్లూరి శ్రీనివాసచార్యులు, నల్లూరి తరుణ్ చార్యులు, శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయం చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, విజయ దుర్గా దేవి ఆలయ చైర్మన్ కొనతం ఆదిరెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి, కోదండ రామాలయ కమిటీ చైర్మన్ తాళ్లూరి లక్ష్మీనారాయణ, శివాలయ కమిటీ చైర్మన్ చెన్న బోయిన నవీన్, సభ్యులు దేవరశెట్టి నాగేశ్వరరావు, గెల్లి యోగానందం, గెల్లి లక్ష్మీ నరసింహారావు, జూలూరు అశోక్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, మా శెట్టి మోహన్, నటరాజ్, కట్టా వెంకటరెడ్డి, పుల్లయ్య, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

- క్రైస్తవ కుటుంబాలకు నూతన దుస్తులు పంపిణీ



రామన్నపేట, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలో సీయోను సువార్త సంఘం అధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, జడ్పిటిసి పున్నా లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, హాజరై వారి చేతుల మీదుగా నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభ దశలో ఏసుక్రీస్తు ఆట పాటలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎంపీ రేహాన్, వనం వర్షిని చంద్రశేఖర్, బడుగు రమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గుత్తా నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజు రెడ్డి, మందడి రవీందర్ రెడ్డి, పున్న వెంకటేశం, మండల యువజన నాయకులు యండి అక్రమ్, మోటే రమేష్, మండల అధ్యక్షులు కెఎస్.పాల్, ప్రేమ్ సాగర్, రేబ్బల్ ప్రకాష్ గుప్తా, ప్రభు వరకుమార్, జెఎస్. మాటిన్, కొత్తపల్లి కుమార్, కొత్తపల్లి అబ్రహం, మండల తహశీల్దార్ లాల్ బహదూర్, డిప్యూటీ తహశీల్దార్, ఇతర అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# 'యువగళం'తో వైసిపి ఉక్కిరిబిక్కిరి:టిడిపి

కడప : ఓ పక్క లోకేష్ యువ గళం పాదయాత్ర, మరో వైపు అవినాష్ రెడ్డి సిబిఐ కేసులు, సొంత పార్టీ ఎమ్మెల్యేల ఎదురు దాడితో వైసిపి సర్కార్ ఉక్కిరిబిక్కిరి అవుతోందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, జిల్లా మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోలీసులు ప్రజలకు రక్షక భటులా, లేదా భక్షకభటులా అని ప్రశ్నించారు. నారా లోకేష్ పాదయాత్రకు రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి వైసిపి సర్కార్ కు చెమటలు పడుతున్నాయని అన్నారు. పాదయాత్ర ఇలాగే కొనసాగితే తమకు ఓటమి తప్పదని గ్రహించి పోలీసులను ఉసిగొల్పి పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. డిఎస్పి సుధాకర్ రెడ్డి నాయకత్వంలో పోలీసులు యువగళం పాదయాత్రలో పాల్గొన్న వాలంటీర్ల పైన దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, ఒకరు ఆ సుపత్రిలో చావు బతుకులతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలకు నాయకులకు అనుమతులు ఇచ్చి నిబంధనలు ఉల్లంఘించారంటూ లోకేష్తో పలువురిపై కేసులు నమోదు చేయడం దారుణమని వాపోయారు.



# రాజధాని అంశంపై ఈనెల 23న సుప్రీంలో విచారణ

దిల్లీ: ఏపీ రాజధాని అమరావతి పై దాఖలైన పిటిషన్ల విచారణ అంశం సుప్రీంకోర్టు లో ప్రస్తావనకు వచ్చింది. పిటిషన్లను త్వరితగతిన విచారించాలని జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం వద్ద రాష్ట్ర ప్రభుత్వ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి ప్రస్తావించారు. దీనిపై అమరావతి ప్రాంత రైతులు, ఇతర ప్రతివాదుల తరఫు న్యాయవాదులు స్పందిస్తూ ఈ కేసులో తమకు న్యాయస్థానం ఇచ్చిన నోటీసులు జనవరి 27న అందాయని పేర్కొన్నారు. ఆరోజే తాము ఈ విషయాన్ని ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ విచారణ జరగనందున తమకు ఇప్పటి నుంచి కనీసం 2 వారాల సమయం ఇస్తే కౌంటర్ దాఖలు చేస్తామని తెలిపారు. రైతుల తరఫు న్యాయవాదులకే ఇతర ప్రతివాదుల తరఫు న్యాయవాదులు సమర్థించారు. ఇరుపక్షాలు ప్రస్తావించిన అంశాలపై చర్చించిన అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 23కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది. ఆలోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని.. మరోవైపు ప్రభుత్వం కూడా ఆలోపు సమా ధానం ఇవ్వాలని ఆదేశించింది. రాజధానిని నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతేడాది మార్చి 3న ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పునకు అనుకూలంగా పలువురు రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. వాటిపై గతేడాది నవంబరు 28న సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. నాడు కేసు విచారణను జనవరి 31కి వాయిదా వేశారు. కానీ ఆరోజు విచారణకు రాలేదు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణ తేదీని (ఫిబ్రవరి 23) సుప్రీంకోర్టు ఖరారు చేసింది.

# క్రీస్తు మార్గంలో నడుస్తూ సమాజానికి మేలు చేయాలి

– ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23(తీన్మార్ న్యూస్): క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ త్యాగనిరతితో సమాజానికి మేలు చేయాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు భువనగిరి పట్టణంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ, విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు పుట్టినరోజు త్యాగానికి మారుపేరని, మానవాళి పాపాలను కడిగి వేయాలనే ఉద్దేశంతో ఆయన రక్తం చిందించారని, త్యాగం చేసి మానవాళికి మేలు చేశారని అన్నారు. క్రీస్తు చూపిన అడుగుజాడలలో నడుస్తూ త్యాగనిరతితో సమాజానికి మేలు చేయాలని అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా బహుమతులను ఇచ్చి పేదవారికి మేలు చేయడం కూడా ఇందులో ఒక భాగమని, క్రిస్మస్ పండుగ సేవాభావంతో ఉంటుందని, మంచిని పెంపొందించే క్రిస్మస్ పండుగ సందర్భంగా



అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని, అందరం కలిసి సమాజానికి మేలు చేసే కార్యక్రమాలను చేపడదామని అన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ, విందు కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



# కోట్లు ఖర్చు.. చుక్క నీరొస్తే ఒట్టు!



ఉట్నూరు: మారుమూల అటవీ ప్రాంతాలలో మిషన్ భగీరథ నీరు సరఫరా చేయలేని, కరెంటు, త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా కాని గ్రామాల్లో అడవిబిడ్డల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా సౌరశక్తితో నడిచే మోటర్లతో మంచినీటి పథకాలను ఏర్పాటు చేసింది. సర్కారు ఆశయం బాగానే ఉన్నా ఆచరణలో అధికారుల నిర్లక్ష్యం, గుత్తేదారుల ఇష్టారాజ్యం ఫలితంగా ఏర్పాటు చేసిన సౌరఫలకాల పథకాలు నీటి సరఫరా చేయకుండానే అలంకారప్రాయంగా మారాయి. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో అటవీశాఖ అభ్యంతరాలతో మిషన్ భగీరథ పథకానికి నోచుకోని గ్రామాలలో సౌరశక్తితో నడిచే మోటర్లు, నీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు. ఒక్కోదానికి రూ.4.95 లక్షల చొప్పున ఖర్చు చేశారు. జిల్లాలో మొత్తం 47 పథకాలకు రూ.2.32 కోట్లను వెచ్చించారు. ప్రతి సౌర నీటి పథకానికి మొదట బోరు వేయించి దానికి మోటారు, స్టార్టర్‌తోపాటు 1000 లీటర్ల సింథటిక్ ట్యాంకును అమర్చారు. కానీ అధికారుల పర్యవేక్షణ కొరవడి గుత్తేదారు నాసిరకమైన సామగ్రిని బిగించడంతో అవి మూన్నాళ్లకు మూలకు చేరాయి. ఫలితంగా గ్రామాలలో నీటి సమస్యలు తప్పడం లేదు. అధికారులు పట్టించుకోవడం లేదని గిరి బిడ్డలు మొరపెట్టుకుంటున్నారు. నిరుపయోగంగా మారిన సౌరశక్తి నీటి పథకాల విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. క్షేత్రస్థాయిలో పర్యటించి పథకాలను పరిశీలిస్తానన్నారు. గ్రామస్థులకు తాగునీటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. పనిచేయని సౌరశక్తితో నడిచే నీటి పథకాన్ని చూపిస్తున్న ఆదివాసీ మహిళ సిడాం లక్ష్మీబాయి. ఉట్నూరు మండలం బొప్పరికుంటలో రూ.లక్షలు ఖర్చుపెట్టి వీటిని ఏర్పాటు చేశారు. నాసిరకంగా ఉండటంతో బిగించిన కొద్ది కాలమే పని చేసి మొరాయించింది. నీటి కోసం తిప్పలు తప్పడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇది ఈ ఊరి సమస్య మాత్రమే కాదు. జిల్లా వ్యాప్తంగా సౌరశక్తితో నడిచే అనేక పథకాలు మూలకు చేరాయి. సౌరశక్తితో నడిచే నీటి పథకం పని చేయడం లేదని ఖాళీ బిందెలను చూపిస్తున్న ఈ మహిళలు ఉట్నూరు మండలం శాంతాపూర్ గ్రామానికి చెందినవారు. పథకం మొరాయించడంతో తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దళితుల భూముల్లో బోరుబావులు



తలమడుగు: ఎలాంటి నీటి వసతిలేని దళితుల భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం బోరు బావుల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా 2022–23 ఆర్థిక సంవత్సరం ఆదిలాబాద్ జిల్లాలో దళితుల భూముల్లో బోర్లు వేసి సాగు నీరందించేందుకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, భూగర్భ జల శాఖ సమన్వయంతో బోర్లు వేసేందుకు ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా గత ఎనిమిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన దళితబస్తీ భూముల్లో సాగునీటి సౌకర్యం లేని వారికి బోర్లు వేసేందుకు ప్రాధాన్యం కల్పించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో దళితబస్తీ భూములను అధికారులు పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా దళితబస్తీ కింద 4,700 ఎకరాల భూమిని ప్రభుత్వం దళితులకు పంపిణీ చేసింది. వారందరికీ ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో బోర్లు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దళితుల అసైన్డ్‌భూములు, గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేసిన భూములకు సైతం బోర్లు వేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 500 దరఖాస్తులు రాగా వాటిని ఉన్నతాధికారులకు నివేదించారు. అనుమతులు రాగానే టెండర్లు పిలిచి బోర్లు వేయనున్నట్లు అధికారులు తెలిపారు. తాంసి, తలమడుగు, జైనథ్, బేల, భీంపూర్, ఇచ్చోడ, ఆదిలాబాద్, మావల, గుడిహత్నూర్, ఇచ్చోడ తదితర మండలాల్లోని దళితుల భూములను భూగర్భ జల అధికారులు సర్వే నిర్వహించారు. ఉన్నతాధికారుల సిఫారసు మేరకే దళితుల భూముల్లో బోర్లు వేసే స్థలాన్ని నిర్ధారించారు. వారం రోజుల్లో ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ నుంచి అనుమతులు వస్తాయి. ఒక్కో బోరును సుమారు 120 మీటర్ల లోతు వరకు కేసింగ్ పైపు(బోరు బావి కూలిపోకుండా) బిగించనున్నారు. ఇందులో బోరుబావులు, ట్యూబ్ బావులు ప్రతిపాదించారు. ఒక్కో రైతుకు దాదాపు రూ.లక్ష నుంచి 3.5 లక్షల వరకు వెచ్చించనున్నారు. ట్యూబ్ బావులకు 70 నుంచి 80 మీటర్ల లోతు వరకు కేసింగ్ పైపును ఏర్పాటు చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా నీటి వసతిలేని దళితుల భూములను గుర్తించాం. ఇందులో దళితబస్తీ, అసైన్డ్, వివిధ పథకాల ద్వారా పంపిణీ చేసిన భూములకు బోర్లు వేస్తాం. దళితబస్తీ కింద పంపిణీ చేసిన భూములకు మొదటి ప్రాధాన్యం కింద బోర్లు వేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను ఉన్నతాధికారుల అనుమతుల మేరకు పంపించాం. మేనేజింగ్ డైరెక్టర్ నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే టెండర్ల ద్వారా బోర్లు వేస్తాం. విడతల వారీగా లబ్ధిదారులందరికీ పథకాన్ని వర్తింపజేస్తాం. ఏమైనా సందేహాలు ఉంటే సంప్రదించాలి.

# ఉడకదు.. రుచించదు!

## బడుల్లో మధ్యాహ్న భోజనం తీరు



ధర్మవరం:ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పేరున మధ్యాహ్న భోజన పథకం మెనూను ఇటీవల మార్చారు. మరింత పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో మార్పు చేసినా విద్యార్థులకు సరిగ్గా రుచించడం లేదు. దీంతో కొందరు ఇళ్ల నుంచే క్యారియర్లు తెచ్చుకుంటున్నారు. మరికొందరు ఇళ్లకు వెళ్లి భోజనం చేసి వస్తున్నారు. ఉడకని అన్నం పెడుతుండటంతో కడుపునొప్పికి గురవుతున్నామని ఇంకొందరు విద్యార్థులు వాపోతున్నారు. దొండకాయ పచ్చడి, తాళింపు మెనూలో చేర్చారు. దొండకాయలు అరకొరగానే అందుబాటులో ఉంటాయి. దీంతో ఎక్కువశాతం బడుల్లో పచ్చడి అందించలేని పరిస్థితి. సాంబారు అన్నం కొన్ని బడుల్లో సక్రమంగా అందించడంలేదనే విమర్శలు ఉన్నాయి. మరికొన్ని చోట్ల నీళ్ల చారు, రుచిలేని పప్పు వడ్డిస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. ధర్మవరం ప్రభుత్వ పాఠశాలల్లో పలువురు విద్యార్థులు ఇళ్ల నుంచి క్యారియర్లు తెచ్చుకుంటున్నారు. పురపాలక పాఠశాలల్లో విద్యార్థులు బయటకు వెళ్లకుండా గేట్లకు తాళాలు వేస్తున్నారు. రుచించకపోయినా తినాల్సిన పరిస్థితి. సాంబారు బాత్, ఉడికించిన గుడ్డు ఇచ్చేవారు. సాంబారులోకి అన్నం కలుపుతుండడంతో విద్యార్థులు తినేందుకు ఇష్టపడటం లేదు. మరోవైపు చాలాచోట్ల విద్యార్థులు నీటి సీసాలను ఇళ్ల తెచ్చుకుంటున్నారు. అనంతపురంలోని కేఎస్ఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సాంబారు, అన్నం వేర్వేరుగా చేసి.. రెండు కలిపి సాంబారుఅన్నంగా వడ్డిస్తున్నారు. ఈ భోజనం తినడానికి విద్యార్థులు ఇష్టం పడటం లేదు. కొత్త మెనూ ప్రకారం వంట చేయడానికి ఏజెన్సీలు ఆసక్తి చూపడం లేదు. భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నాం. దొండకాయ చాలా చోట్ల లభించడం లేదు. ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రత్యామ్నాయంగా ఇతర కూరలు అందిస్తున్నారు. శనివారం ఆకుకూరలతో ఇవ్వాల్సిందే. పర్యవేక్షణలో లోపాలు లేవు.

# పేదలకు ప్రయోజనం.. ఆసుపత్రికి ఆదాయం



మంచిర్యాల : ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ సేవలు పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనం కలిగిస్తున్నాయి. ఈ లబ్ధిని సర్కారు ఆసుపత్రులు సద్వినియోగం చేసుకుంటున్నాయి. బాధితులకు మెరుగైన వైద్యంతో పాటు ప్రభుత్వ సిబ్బంది వారికి వచ్చే వేతనంతో అదనంగా నగదు ప్రోత్సాహం అందుతుంది. దీంతో గతంలో మాదిరిగా కాస్త కష్టమైన చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు తరలించకుండా స్థానికంగా నిర్వహిస్తూ బాధితులకు అవస్థలు, దూరభారం నుంచి ఉపశమనం కలిగిస్తున్నారు. ఈ పథకాన్ని అన్ని ఆరోగ్య కేంద్రాలు వినియోగించుకునే పరిస్థితి ఉన్నా కొన్నిచోట్ల మాత్రమే అమలవుతోంది. పీహెచ్‌సీ స్థాయిలో ఉపయోగించుకుంటే ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చే ఆదాయంతో ఆయా ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి ఆస్కారం ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందకు పైగా ఆరోగ్యకేంద్రాలు ఉన్నా 21 కేంద్రాల్లోనే ఈ సేవలు అమలు చేస్తున్నారు. గతంలో ఆరోగ్యశ్రీ పథకంతో పరిమితంగా చికిత్స అందించే అవకాశముం డేది. ప్రస్తుతం దీనికి అదనంగా ఆయుష్మాన్ భారత్ జత చేరడంతో వందల రకాల వ్యాధులకు లబ్ధి పొందే అవకాశముంది. 32 విభాగాలకు సంబంధించి 1668 రకాల వ్యాధులకు చికిత్స పొందవచ్చు. సాధారణ జ్వరం నుంచి గుండె సంబంధిత శస్త్రచికిత్సలు ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ ద్వారా పొందవచ్చు. ఈ పథకం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అమలు చేస్తుండటంతో ఓవైపు బాధితులకు, మరోవైపు ఆసుపత్రి, సిబ్బందికి ప్రయోజనం చేకూరుతోంది. మెరుగైన వైద్యం అందుతోంది. శస్త్రచికిత్సలు భారీగా పెరిగాయి. అత్యాధునిక సేవలు కొన్నింటిని పక్కనపెడితే దాదాపు అన్నిరకాల చికిత్సలు జరుగుతున్నాయి. సర్కారు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సదుపాయం ఉన్నా లేకపోయినా చికిత్స అందిస్తారు. ఇందులో ఎలాంటి ఇబ్బంది లేకపోయినా ఈ పథకం ద్వారా చేయడంలో ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బందికి లబ్ధి చేకూరుతోంది. ఆసుపత్రి నిర్వహణకు ఆదాయం సమకూరుతుంది. దీంతో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో(వచ్చినా, రాకపోయినా)పాటు ఈ ట్రస్టు నుంచి వచ్చే డబ్బులు అదనంగా చేరుతాయి. అభివృద్ధికి ఉపయోగపడతాయి. ఇటీవల ఆసుపత్రులకు అందించే నిధుల్లో కొంత జాప్యమైనా ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చిన ఆదాయంతో కొంత ఉపశమనం కలిగిందని పలు ప్రాంతాల్లోని ఆసుపత్రుల పర్యవేక్షకులే తెలిపారు.

# అసైన్డ్ భూమిలో అనుచరుల పాగా!



అనంతపురం: కురుగుంట పరిధిలోని విలువైన అసైన్డ్ భూమిపై వైకాపా నాయకులు కన్నేశారు. ఎస్టీ కుటుంబానికి కేటాయించిన భూమిలో పాగా వేశారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. హెచ్చరిక బోర్డులు పాతిన ప్రాంతంలోనే దుకాణాల సముదాయాన్ని నిర్మిస్తున్నారు. ఈ కబ్జాపర్వం ఓ ప్రజాప్రతినిధి సోదరుడి కనుసన్నల్లో జరుగుతున్నట్లు తెలుస్తోంది. అనుచరుల్ని ముందు పెట్టి విలువైన భూమిని కొట్టేయాలనే ఎత్తుగడతో ఉన్నట్లు సమాచారం. అనంతపురం నగరానికి సమీపాన కురుగుంట పరిధి సర్వే నెంబరు 129–2ఏలో 9.70 ఎకరాల భూమి ఉంది. సదరు భూమిని 1955లో ఓబులేషు అనే వ్యక్తికి అసైన్డ్ చేశారు. 129–2ఏలో 4.50 ఎకరాలు, 129–2బీలో 5.20 ఎకరాలుగా సబ్ డివిజన్ చేశారు. ఓబులేషు 1966లో అదే గ్రామానికి చెందిన ఎస్టీ కుటుంబానికి చెందిన సాకే అనంతమ్మకు 129–2బీలోని 5.20 ఎకరాలను విక్రయించారు. ఈమేరకు అప్పట్లోనే రిజిస్ట్రేషన్ జరిగింది. 1968లో సాకే అనంతమ్మ తన బంధువైన సాకే చంద్రమ్మకు అమ్మేశారు. ఉపాధి కోసం సాకే చంద్రమ్మ పిల్లలు 1990లో మహారాష్ట్ర వెళ్లారు. ఆమె మాత్రం 2006 వరకు కురుగుంటలోనే ఉన్నట్లు చెబుతున్నారు. ఈక్రమంలో ఆమె కూడా పిల్లల వద్దకు వెళ్లిపోయి 2011లో తిరిగి అనంతపురం వచ్చారు. అప్పటికే కొందరు భూమిని ఆక్రమించి ఇళ్లు నిర్మించుకోవడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 2017లో సాకే చంద్రమ్మ జిల్లా కోర్టును ఆశ్రయించారు. 2021లో కోర్టు ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈనేపథ్యంలో వైకాపా నాయకులు కొందరు వాటిని పట్టించుకోకుండా సదరు భూమిలో కొత్తగా నిర్మాణాలు చేపడుతున్నారు. అడ్డుకోవడానికి వెళ్తే దాడులు చేస్తున్నారని బాధితురాలు వాపోతున్నారు. రెవెన్యూ అధికారుల వాదన మరోలా ఉంది. ఓ ఎస్టీ వ్యక్తికి ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని సాకే అనంతమ్మ, తర్వాత సాకే చంద్రమ్మ కొనుగోలు చేశారు. అసైన్డ్ భూములకు సంబంధించి పీవోటీ చట్టం 1977లో ప్రవేశపెట్టారు. సాకే చంద్రమ్మ సదరు భూమిని 1966లో కొన్నారు. చట్టప్రకారం కొనుగోలు చేసినట్లేనని అధికారులు అంటున్నారు. ఎస్టీ వర్గానికి చెందిన వారే కావడంతో భూమిని కేటాయించవచ్చని స్పష్టం చేస్తున్నారు. కొన్నేళ్లపాటు అనుభవంలో లేని కారణంగా సదరు భూమిని 1983లో ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించినట్లు చెబుతున్నారు. సదరు సర్వే నెంబరులోని కొంతమందికి రుణాలు మంజూరు చేశామంటున్నారు. ఎస్సీ కార్పొరేషన్ అధికారులను వివరణ కోరగా 129–2బీలోని భూమికి సంబంధించి తమ వద్ద రికార్డులు అందుబాటులో లేవన్నారు.

# ఆధార్‌తో జత.. పనిలో పారదర్శకత!




కరీంనగర్: ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసే క్రతువులో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జోరు చూపిస్తోంది. పని ప్రదేశంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు కీలకమైన ఆధార్ అనుసంధానంలో నాలుగు జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి. దాదాపు 94 శాతం జాబ్‌కార్డుతో జత చేశాయి. ఈ విధానాన్ని వేగంగా అమలు చేస్తున్న జిల్లాల జాబితాలో మన జిల్లాలు అగ్రభాగాన ఉన్నాయి. జనవరి మొదటి వారంలో ప్రారంభమైన కార్యక్రమం మరో వారం రోజుల్లో శతశాతాన్ని చేరుకోనుంది. మొదట్లో క్షేత్ర స్థాయిలో ఈ పని మందకొడిగా కనిపించినా.. గత నెలాఖరులో మాత్రం చివరి దశకు చేరుకుంటుంది. ఊరూరా చేపడుతున్న పనుల్లో అసలు తప్పులకు చోటులేకుండా పనిని సజావుగా, పారదర్శకంగా జరిపించే ఉద్దేశంతో గత నెల మొదటి రోజు నుంచి ఆన్‌లైన్ హాజరును తెరపైకి తీసుకొచ్చారు. గతంలో సామాజిక తనిఖీల సమయంలో బయటపడ్డ నిధుల దుర్వినియోగం, అవకతవకలను దృష్టిలో పెట్టుకుని ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. అసలు కూలీలు పనికి రాకుండానే దినసరి వేత నాలను కాజేసిన ఉదంతాలు కోకొల్లలు. అందుకనే కేంద్ర ప్రభుత్వం ఊళ్లల్లో చేపట్టే ప్రతి పని పక్కాగా జరపాలనే సదుద్దేశంతోపాటు ప్రజల సొమ్మును సరైన పనులకు వినియోగించుకునే ఈ విధానాన్ని అమలు చేస్తోంది. ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పనికి సక్రమంగా వచ్చే వారి వివరాలను నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ (ఎన్ఎంఎంఎస్)లో పొందుపర్చారు. ఊరూరా చేపడుతున్న పనుల్లో అసలు తప్పులకు చోటులేకుండా పనిని సజావుగా, పారదర్శకంగా జరిపించే ఉద్దేశంతో గత నెల మొదటి రోజు నుంచి ఆన్‌లైన్ హాజరును తెరపైకి తీసుకొచ్చారు. గతంలో సామాజిక తనిఖీల సమయంలో బయటపడ్డ నిధుల దుర్వినియోగం, అవకతవకలను దృష్టిలో పెట్టుకుని ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. గతంలోనే ఆధార్‌తో జత కలిసిన కార్డులను గుర్తించడంతోపాటు కొత్త జాబ్‌కార్డులను జత చేసే పనిలో ఉపాధి హామీ సిబ్బంది నిమగ్నమయ్యారు.



# ఈ నెల 25 నుంచి అహోబిలం బ్రహ్మోత్సవాలు



ఆళ్లగడ్డ, : ఈ నెల 25 నుంచి నిర్వహించే అహోబిలం బ్రహ్మోత్సవాలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని నిర్వహిద్దామని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఆయన ఆళ్లగడ్డ తహసీల్దార్ కార్యాలయంలో అహోబిలం బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతామన్నారు. పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చేసేందుకు సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో ఇతర పంచాయతీల పారిశుద్ధ్య కార్మికుల సహాయం తీసుకుంటామన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను సమాయత్తం చేస్తున్నామన్నారు. అవసరమైతే నీటి ట్యాంకులను సిద్ధం చేస్తామన్నారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుందన్నారు. నవనారసింహ క్షేత్రాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం సీఐ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎగువ అహోబిలానికి వెళ్లే మార్గంలో రద్దీ నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతున్నామన్నారు. ఆలయ జీపీఏ సంపత్, ఇన్‌ఛార్జి తహసీల్దార్ రవీంద్ర ప్రసాద్, పురపాలక కమిషనర్ ఏవీ రమేష్‌బాబు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి



నార్కట్‌పల్లి, : మండలంలోని అమ్మనబోలు–పొడిచేడు గ్రామాల మధ్య ఉన్న మూసీ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని అమ్మనబోలు గ్రామస్థులు డిమాండ్ చేశారు. అమ్మనబోలులో ఎడ్లబండ్లను రోడ్డుకు అడ్డంగా నిలిపిన గ్రామస్థులు సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మూసీ వాగునుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక మాఫియా మామూళ్లకు అలవాటుపడి చూసీచూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపించారు. సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదన్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన సర్పంచ్ భర్త బద్దం రాంరెడ్డి ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణాపై అంతా కలిసి పోలీసులకు ఫిర్యాదు చేద్దామని సముదాయించారు. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేయడంతో రాస్తారోకోను విరమించారు. మూసీ వాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజ మానుల నుంచి ఒక్కో ట్రాక్టర్‌కు నెలకు రూ.10వేల చొప్పున వసూలు చేయాలని 10రోజుల క్రితం గ్రామానికి చెందిన ముఖ్యులు సమావేశమై నిర్ణయించినట్లు తెలిసింది. దీనికి ట్రాక్టర్ యజమానులు కూడా అంగీకరించినట్లు సమాచారం. అయితే గ్రామ పంచాయతీకి సంబంధం లేకుండా ముఖ్యులందరితో కమిటీ ఏర్పాటుచేసి ఆ కమిటీకి డబ్బులు చెల్లించడం ద్వారా సమకూరే నిధులను గ్రామంలో గుళ్లు, గోపురాలు, బడుల్లో మౌలిక సదుపాయాల కోసం వెచ్చించాలని నిర్ణయించినట్లు వినికిడి. ఇదిలా ఉంటే ట్రాక్టర్ యజమానుల నుంచి డబ్బు తీసుకుని ఇసుక లోడ్లకు అనుమతిస్తే తమ సంగతేంటని గ్రామానికి చెందిన ఎడ్ల బండ్ల యజమానులు శుక్రవారం రోడ్డెక్కినట్టు అంతా చర్చించుకుంటున్నారు. ఇదే సమయంలో కొందరు యువకులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని వారితో గొంతుకలిపారు. ఇదిలా ఉండగా, మూసీ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాలో సర్పంచ్‌కు మామూళ్లు అందుతున్నాయని ఇటీవల నిర్వహించిన గ్రామసభలో కొందరు ఆరోపించినట్టు తెలిసింది. ఈ ఆరోపణలపై స్పందించిన సర్పంచ్ భర్త రాంరెడ్డి ఇసుక అక్రమ రవాణాకు ట్రాక్టర్ యజమానులు తనకు డబ్బులు ఇచ్చారనే విషయాన్ని ఖండిస్తూ శివాలయం వద్ద ప్రమాణం చేసినట్లు సమాచారం.

# ఆదిలోనే తెగులు.. ఆందోళనలో అన్నదాతలు



భైంసా, న్యూస్‌టుడే : ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయినా గత్యంతరం లేక అన్నదాతలు ఏటికి ఎదురీదినట్లు సేద్యం చేస్తూనే ఉన్నారు. అయినా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. విత్తనం వేసింది మొదలు పంట చేతికొచ్చేదాక ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తోంది. యాసంగిలో వరిసాగుకు నారు పోసుకున్న రైతులు తీవ్ర చలితో సగానికి పైగా మొలకెత్తక మళ్లీ విత్తనాలు వేసుకున్నారు. నాట్లు వేశాక వారం పది రోజుల్లో పచ్చబడాల్సిన నారు ఎర్రబడటం మొదలైంది. దీంతో ఎకరాకు 4 కేజీల గుళికల మందు, ఎరువులు వాడినా పొలం పచ్చబడటంలేదని రైతులు వాపోతున్నారు. మొక్కల మొదళ్లలో మొగి పురుగు ఆశించి ఆకులు మాడిపోయి నాటు వేసిన పాదులు కుళ్లిపోయినట్లుగా కనిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే కొందరి పొలాలు ఎండి పోయాయి. రైతులకు తెలిసిన ఎన్ని పురుగు మందులు పిచికారి చేసినా ప్రయోజనం కనిపించడంలేదు. జిల్లాలో 92వేల ఎకరాల్లో రైతుల వరి నాటు వేస్తున్నారు. నెల రోజులుగా కొనసాగుతున్న నాట్లు దాదాపు 80వేల ఎకరాల్లో పూర్తయినట్లు తెలుస్తోంది. రైతులకు సూచనలు సలహాలు ఇచ్చేందుకు ప్రభుత్వం వ్యవసాయ క్లస్టర్లను ఏర్పాటు చేసింది. రూ.కోట్లు వెచ్చించి క్లస్టర్‌కో రైతు వేదిక నిర్మించింది. వాటిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి సూచనలు సలహాలు ఇవ్వాలి. కాని ఎక్కడా ఇలాంటి చర్యలు చేపట్టక పోవడం గమనార్హం. జిల్లా ఉన్నతాధికారులు, డివిజన్ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల స్థితిగతులను చూసిన దాఖలాలు కనబడటం లేదు. వరి పంటకు సోకిన తెగుళ్లపై సూచనలకోసం భైంసా ఏడీఏ కార్యాలయానికి మూడు రోజులుగా తిరిగినా అక్కడ ఆ అధికారి లేరని రైతు వాపోయడు. నాలుగోరోజు కలిసి రైతు పంట పరిస్థితి వివరించినా సస్యరక్షణ చర్యలు సూచించక పోవడం గమనార్హం. సోన్ మండలం పాక్‌పట్ల, సోన్, శివారులో వరి పొలాల్లో నాటిన కుదుళ్లు మురిగి పోతున్నాయి. వాటికి మొగి పురుగు ఆశించిందని ఎకరాకు సుమారు 2వేల పురుగు మందులు పిచికారి చేసినా ఫలితం లేదని రైతులు వాపోయారు. ఇంతవరకు అధికారులు వచ్చి సూచనలు ఇవ్వడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భైంసా మండలం ఇలేగాం, సిరాల, వానల్‌పాడ్, సుంక్లి తదితర గ్రామాలతో పాటు ముథోల్ మండలం పిప్రి శివారులోనూ వేల ఎకరాల్లో వరికి తెగుళ్లు ఆశించాయి. ఇప్పటికే ఎకరాకు రూ.15వేలు ఖర్చుచేసి నాట్లు వేసుకున్న రైతుల పంటలను కాపాడలేక పోతే తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. వరిలో తెగుళ్లు ఆశించినట్లు నా దృష్టికి వచ్చింది. డివిజన్, మండల వ్యవసాయ అధికారులతో పాటు ఏఈవోలను క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాలని, రైతులకు నివారణ చర్యలపై సూచనలివ్వాలని ఆదేశించాం. వరిలో మొగి పురుగు ఆశించినట్లు గుర్తించాం. నివారణకు నాటు వేసిన 18నుంచి 21రోజుల లోపు ఎకరానికి క్లోరాంట్రానిలిప్రోల్ గుళికల మందు ఎకరానికి 4కేజీల చొప్పున ఇసుకలో మిశ్రమం చేసి చల్లాలి. పురుగు మందులు క్లోరాంట్రానిలిప్రోల్, లాంబ్డా సైహలోథ్రిన్ ఒక లీటరు నీటికి 2మిల్లీ లీటర్ల చొప్పున కలిపి పిచికారి చేయాలి. పొలం మడులను ఆరబెడుతూ నీటిని అందిస్తే సల్ఫర్‌డయాక్సైడ్ గాలిలో చేరి మొగి పురుగు తీవ్రత తగ్గుతుంది. వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టకుంటే నష్ట వాటిల్లే అవకాశం ఉంది.

# బోధనకు దూరంగా భాషా పండితులు



ఆదిలాబాద్ పాలనాప్రాంగణం: బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పదో తరగతి విద్యార్థుల చదువు లకు ప్రతిబంధకంగా తయారైంది. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో బదిలీ ప్రక్రియతో ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించని పరిస్థితి నెలకొనడం ఫలితాలపై ప్రభావం చూపుతుందన్న భయం వెంటాడుతోంది. వేసవిలో జరపాల్సిన బదిలీ, పదోన్నతుల ప్రక్రియకు ప్రభుత్వం కిందటి నెల 28 నుంచి శ్రీకారం చుట్టింది. అప్పటి నుంచి పాఠశాల ఎలాగూ వదులుతున్నామని కొందరు, పదోన్నతి వస్తుందని మరికొందరు, బదిలీ అయితే ఎక్కడికి వెళ్తామని భావనలో ఇంకొందరు ఉండటం పాఠశాలల్లో బోధన పూర్తిగా గాడితప్పింది. మరోవైపు పదోతరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికీ శతశాతం పాఠ్యప్రణాళిక పూర్తిచేయలేదు. ఉదయం, సాయంత్రం పూట విద్యార్థులకు రోజుకో సబ్జెక్టు చొప్పున ప్రత్యేక పునశ్చరణ తరగతులు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయి. సరిపడా సబ్జెక్టు టీచర్లు లేకసర్దుబాటు చేసి పది విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న సమయంలోబదిలీ ప్రక్రియకు తెరలేపడంతో ఉపాధ్యాయులు దరఖాస్తులు, పరిశీలన, అభ్యంతరాల పేరిట డీఈవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఇంకోవైపు పదోన్నతులలో తమకు అవకాశం ఇవ్వలేదనే ఆవేదనతో భాషా పండితులు 9, 10వ తరగతులకు బోధించడం లేదు. ఫలితంగా పదోతరగతి విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

# 'పోడు' భూముల సమస్య తీరేనా?



సిరిసిల్ల :పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడానికి సంవత్సర కాలం క్రితం దరఖాస్తులు తీసుకున్న రైతులకు, గిరిజనులకు ఎదురు చూపులే మిగులుతున్నాయి. గతేడాది నవంబరులో తీసుకున్న దరఖాస్తులపై రాజన్న సిరిసిల్ల జిల్లాలో 67 బృందాల ద్వారా సర్వే చేశారు. ప్రత్యేక యాప్ ద్వారా వివరాలను పొందుపర్చారు. ప్రభుత్వం పోడు సమస్య పరిష్కారం కోసం చర్చలు జరిపినా ప్రతి సారీ సమస్య తీరుతుందని ఆశలు పెంచుకుంటూనే ఉన్నారు. మళ్లీ పోడు పట్టాలు అందించే దిశగా చర్యలు ప్రారంభం కావడంతో పోడు రైతుల్లో ఆశలు మొదలయ్యా యి. దశాబ్దాల కాలంగా పోడు సమస్య ఉన్నా దరఖాస్తుల పరిశీలన జరిపి అందులో గిరిజనులకు ముందుగా హక్కు పత్రాలు అందించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ఈ నెల 10వ తేదీ తరువాత ముఖ్యమంత్రి పట్టాలు అందిస్తారని గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ ఇటీవల ప్రకటిం చడంతో గిరిజనుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. గిరిజ నేత రులకు మాత్రం ఎదురు చూపులు తప్పవా అని చర్చిం చుకుంటున్నారు. కలెక్టర్ అనురాగ్ జయంతి నేతృత్వ ంలో డివిజన్ స్థాయిలో కమిటీలు సిఫార్సు చేసిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని జిల్లా కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 7వ తేదీలోగా గిరిజనుల దరఖాస్తులను మరోసారి పరిశీలించనున్నారు. జిల్లాలో ఎనిమిది మండలాలు, 67 గ్రామాల్లో పోడు సమస్య ఉన్నట్లు గుర్తించారు. ప్రధానంగా గిరిజనుల కంటే గిరిజనేతరుల నుంచి దరఖా స్తులు ఎక్కువగా రావడం గమనార్హం. జిల్లాలో 12 మండలాలు ఉండగా పోడు సమస్య ఉన్న ఎనిమిది మండలాల్లోని 67 గ్రామాల్లో గతేడాది సర్పంచ్ అధ్యక్షతన గ్రామ కార్యదర్శి, రెవెన్యూ సహాయకులు, అటవీ బీట్ అధికారి, మండల సర్వేయర్లతో బృందాలు ఏర్పాటు చేశారు. గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలో 2005కు పూర్వం, 434. 80 ఎకరాల భూమి పోడుకు గురవగా తరువాత 7588.40 ఎకరాల్లో ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో ప్రత్యేక బృందాల ద్వారా పరిశీలన పూర్తి చేశారు. పోడుభూములపై ఆధారపడి ఉన్నవారి కుటుంబాల్లో ప్రభుత్వ ఉద్యోగమున్నా అనర్హులుగానే చూస్తున్నారు. గిరిజనులైతే 25 ఏళ్లపాటు, గిరిజనేతరులైతే 75 ఏళ్ల పాటు పోడు సాగు చేస్తున్నట్లు ఆధారాలు చూపిం చాల్సి ఉంది. రైతు కుటుంబానికి గరిష్ఠం పది ఎకరాలకు మించి ఉన్నా దానిని స్వాధీనం చేసుకోవాలని సర్కారు నిర్ణయించింది. అటవీ హక్కుల గుర్తింపుపోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వనున్నారు. 29 డిసెంబరు 2006 నుంచి ఆర్‌వోఎఫ్ఆర్ చట్టం అమల్లోకి వచ్చింది. 2005కు ముందు సాగులో ఉన్న గిరిజనులకు మాత్రమే హక్కు పత్రాలు జారీ చేయనున్నారు. ప్రస్తుతం సాగులో ఉన్నవారిని గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు ముందుకు వెళ్లనున్నారు.

# పట్టాలెక్కనున్న మూడోలైను పనులు



ఆసిఫాబాద్: ఉత్తరాది రాష్ట్రాలను అనుసంధానించే కాజీపేట– బల్లార్ష రైల్వేలైన్ అత్యంత రద్దీగా ఉంటుంది. ఈ మార్గంలో మూడోలైన్ పనులను దశాబ్దం క్రితమే ప్రారంభమయ్యాయి. కరోనా కారణంగా రెండేళ్ల పాటు పనుల పురోగతిలో అంతరాయం కలిగింది. తాజాగా కేంద్ర బడ్జెట్లో రూ.450.86 కోట్లు కేటాయించడం వల్ల పనులు వేగం పుంజుకోనున్నాయి. 235 కి.మీ. పొడవునా ఉండే ఈ లైన్ ప్రస్తుతం మంచిర్యాల జిల్లా మందమర్రి నుంచి ఉప్పల్ వరకు, మహారాష్ట్ర మానిక్‌ఘర్ నుంచి వీరూర్ వరకు 110 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. వీరూర్ నుంచి రెబ్బెన మండలంలోని ఆసిఫాబాద్ రోడ్ వరకు 125 కి.మీ. మేర పనులు సాగుతున్నాయి. 2015–16 బడ్జెట్లో ఈ మార్గానికి రూ.2063 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం కేటాయించిన నిధులతో రాఘవపురం– పొట్కపల్లి, వీరూర్– మానిక్‌ఘర్ మార్గంలో విద్యుత్తు లైన్ పనులు చేయనున్నారు. 2021–22 బడ్జెట్లో ఈ మార్గానికి రూ.485 కోట్లు కేటాయించారు. అటవీ అనుమతులు, టైగర్ రిజర్వ్, కొవిడ్ కారణంగా కుమురం భీం జిల్లాలో పనులు ఆలస్యమయ్యాయి. కాజీపేట– బల్లార్ష మార్గంలో ఉన్న రెండో రైల్వే లైన్ నిరంతరం రద్దీగా ఉండడంతో ప్రయాణికులు గమ్యస్థానానికి చేరడానికి గంటల తరబడి ఆలస్యం అవుతోంది. సింగరేణి బొగ్గును తీసుకెళ్లే రైళ్లు, సిమెంటు గూడ్సు, ప్యాసింజర్ రైళ్లు ఈ ప్రాంతం నుంచి వెళ్లడానికి సిగ్నల్ కోసం చాలా సమయం వేచి చూడాల్సి వస్తోంది. తాజాగా నిధుల కేటాయింపుతో పనులు వేగంపై ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆయిల్‌పామ్ సాగుకు రైతులను ప్రోత్సహించాలి



పెద్దపల్లి, : జిల్లాలో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సహిం చాలని కలెక్టర్ డాక్టర్ సంగీతసత్యనా రాయణ తెలిపారు. కలెక్టర్ డాక్టర్ సంగీతసత్యనారాయణ సమీ కృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో క్లస్టర్, డివిజన్ వారిగా సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ పంటలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వారి అభివృ ద్ధికి విశేష కృషి చేస్తోందన్నారు. ఆయి ల్ పామ్ సాగు ఎంతో లాభదాయక మని, రైతులు ప్రత్యామ్నాయ పంట కింద ఆయిల్‌పామ్ సాగు చేయాలన్నారు. ఆయిల్ పామ్ సాగుతో నాలుగు ఏళ్లలో ఆదాయం కోల్పోకుండా అంతర్గత పంట లు వేసి ఆదాయం పొందవచ్చన్నారు. ప్రభుత్వం ఎకరానికి రైతు బంధుకు అదనంగా సంవత్సరానికి రూ.4200 సబ్సిడీ అందిస్తుందని, ఈ అం శాలను రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచిం చారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 1500 ఎకరాలలో ఫిబ్రవరి చివరి నాటికి ఆయిల్‌పామ్ మొక్కలు నాటేలా వ్యవసాయ విస్తరణ అధికా రులు, లక్ష్యాలు నిర్దేశించుకొని పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిబ్రవరి చివరినాటికి ఎట్టి పరిస్థితుల్లో జిల్లాకు కేటాయించిన లక్ష్యా లు పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే మొక్కలకు డీడీ చెల్లించిన రైతుల నుంచి డ్రిప్ కోసం సైతం డీడీ తీసుకోవాలని, ఇప్పటివరకు 570 ఎకరాలకు డీడీ తీసుకున్నామని, మరో 958 ఎకరాలకు సంబంధించి రైతుల నుంచి డీడీలను సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు వీలుగా సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం, ఈసీ, ఓసీ రైతులకు 5 ఎకరాలలోపు 90 శాతం, 5 ఎకరాల కుపైగా ఉన్నట్లయితే 80 శాతం సబ్సిఈ ఉందన్నారు. రైతులు వారి వాటా 10శాతం కానీ, 20శాతం కానీ జీఎస్టీతో కలిపి డీడీ తీయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 314 రైతులకు సంబంధించి 1101 ఎక రాలలో డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేశామన్నారు. వాటిలో ఇప్పటివ రకు 220 రైతులకు చెందిన 789 ఎకరాల్లో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు పూర్తి చేశామని, మిగిలిన భూమిలో డ్రిప్ ఏర్పాటు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, వ్య వసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, పెద్దపల్లి హార్టికల్చల్ అధికారి జ్యోతి, రామగుండం, మంథని, హార్టికల్చర్ అధికారి శ్రీకాంత్, వ్యవ సాయ శాఖ ఏడీఏలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులానికి స్వచ్ఛ నజరానా



లక్షెట్టిపేట:పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం స్వచ్ఛ గురుకులంగా రాష్ట్ర స్థాయిలో మెరిసి పురస్కారాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం, గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన స్వచ్ఛ గురుకుల్–2022 స్పెషల్ డ్రైవ్‌లో 168 గురుకులాల్లో ద్వితీయ స్థానంలో నిలిచి అందరి మన్ననలు పొందింది. నగదు బహుమతిగా రూ. 50 వేలు కైవసం చేసుకోవడం విశేషం. అంతకు ముందు జిల్లా స్థాయిలోనూ మొదటి బహుమతితో రూ.20 వేలు పొందింది. స్వచ్ఛ గురుకుల్–2022 స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 5 నుంచి 11 వరకు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో చెత్త ఏరివేయడం, పాఠశాల భవనం, డార్మిటరీలు శుభ్రపర్చడం, మరుగుదొడ్లు, మూత్రశాలలతో పాటు నీటి తొట్టిలను శుభ్రపర్చడంలాంటి కార్యక్రమాలు నిర్వహించారు.వంటగది, భోజన శాలలను శుభ్రపర్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో పచ్చదనం కోసం మొక్కలు నాటారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడా నికి వివిధ రకాల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వహించిన స్వచ్ఛ గురుకుల్– 2022 పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం ఆనందంగా ఉంది. గతంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించా ము. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతోనే అవార్డు సాకారం అయ్యింది. భవిష్యత్తులో ప్రథమ స్థానంలో నిలిచేందుకు కృషి చేస్తాం.

# అదనపు ఆదాయంపై బల్దియా ఫోకస్

కరీంనగర్ : నగరపాలక సంస్థ అదనపు ఆదాయాలపై దృష్టి సారిస్తోంది. నగరపాలక సంస్థ పరిధిలో హోల్‌సేల్, రిటైల్‌కు సంబంధించిన దాదాపు 10 వేలకుపైగా ఉన్న వాణిజ్య, వ్యాపార సంస్థలకు ట్రేడ్ లైసెన్సులను జారీ చేస్తే ఏటా బల్దియాకు లక్షల రూపాయల ఆదాయం సమకూరుతుంది. ఇప్పటివరకు ట్రేడ్ లైసెన్సులను శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లకు అప్పగించడంతో చాలా మంది వ్యాపారులు వాటిని తీసుకోవడం లేదు. దీంతో నగరపాలక సంస్థకు ట్రేడ్ లైసెన్సు ద్వారా వచ్చే లక్షల రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. ట్రేడ్ లైసెన్సు తప్పనిసరిగా జారీ చేసి పన్నులు వసూలు చేయాలని ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికి వాటిపై ఇప్పటి వరకు పెద్దగా దృష్టిపెట్టలేదు. ఇటీవల ట్రేడ్ లైసెన్స్‌తోపాటు అన్ని రకాల ఆదాయాలను పెంచుకొని నగర అభివృద్ధికి వాటిని వినియోగించుకోవాలని పాలకవర్గం తీర్మానిం చింది. మేయర్ సునీల్‌రావు ఆధ్వర్యంలో ట్రేడ్ లైసెన్స్ జారీపై కమిషనర్ సేవా ఇస్లావత్‌తోపాటు ఇతర అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ట్రేడ్ లైసెన్సుల జారీపై వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకోసం నగరంలోని రెవెన్యూ, శానిటరీ, ఇతర విభాగాలకు చెందిన 11 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆయా బృందాలకు ప్రాంతాలను కేటాయించారు. ఆయా ప్రాంతాల్లో వంద శాతం ట్రేడ్ లైసెన్స్ జారీ చేసిన అధికారుల బృందానికి బహుమతి ఇస్తామని, లైసెన్సుల జారీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. జనవరి 11వ తేదీ నుంచి ఆయా బృందాలు నగరంలోని అన్ని దుకాణాల వద్దకు వెళ్లి ట్రేడ్ లైసెన్సుపై వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నారు. ట్రేడ్ లైసెన్స్ కోసం గతంలో మాదిరిగా కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబంధిత అధికారులు ఆయా దుకాణాల వద్దకు వెళ్లి ఆ దుకాణం ఉన్న రోడ్డును బట్టి,ఏరియాను బట్టి అప్పటికప్పుడే ఫీజును నిర్ధారించి ఆ డబ్బులు చెల్లించిన వెంటనే లైసెన్స్‌లు జారీ చేస్తున్నారు. 20 రోజులుగా ఈ ప్రత్యేక బృందాలు వ్యాపార వర్గాలకు అవగాహన కల్పించడంతో 1,592 మంది వ్యాపారులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని ట్రేడ్ లైసెన్స్‌లను తీసుకున్నారు. దీంతో నగరపాలక సంస్థకు 33,18,121 రూపాయల ఆదాయం సమకూరింది. ఏప్రిల్ నుంచి మార్చి వరకు ట్రేడ్ లైసెన్సులు జారీ చేస్తుండడంతో ఫిబ్రవరి, మార్చి రెండు నెలల కోసం ఇప్పుడు తీసుకోకుండా ఏప్రిల్‌లో తీసుకుంటే సరిపోతుందని పలువురు వ్యాపారులు భావిస్తున్నారు. దీంతో లైసెన్స్ జారీ ప్రక్రియ అనుకున్నంత వేగంగా సాగడం లేదు. లైసెన్స్‌లు తీసుకున్న వ్యాపారులు ఏప్రిల్‌లో రెన్యూవల్ ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. వ్యాపారులందరూ విధిగా లైసెన్స్‌లు



తీసుకోవాలని బల్దియా అధికారులు వ్యాపారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 2,428 మంది వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకున్నారు. మరో 10వేల మంది వరకు ఇంకా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవలసి ఉంటుంది. మార్చి 31వ తేదీ వరకు ప్రతి దుకాణానికి ట్రేడ్ లైసెన్స్‌ను జారీ చేస్తే నగరంలోని మొత్తం వ్యాపార, వాణిజ్య సంస్థలు ఎన్ని ఉన్నాయనే లెక్కతోపాటు ఎంత ఆదాయం వస్తుందో తేలిపోతుంది. ఆ తర్వాత రెన్యూవల్ ఫీజు కూడా వస్తుందనే భావనతో బల్దియా అధికారులు ట్రేడ్ లైసెన్సుల జారీపై ప్రత్యేక దృష్టిపెట్టారు.

# అసైన్డ్ భూమిలో మట్టి దందా

సంగారెడ్డి :ఎలాంటి అనుమతులు లేకున్నా.. అసైన్డ్ భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. రాత్రి, పగలనే తేడా లేకుండా ట్రాక్టర్లతో ప్రైవేటు వెంచర్లకు తీసుకెళుతున్నా.. పట్టించుకునే వారే కరవయ్యారు. ఆయా ట్రాక్టర్లు మండల కా ర్యాలయాల పక్క నుంచే వెళుతున్నా.. ఎలాంటి చర్యలు లేవు. మట్టి దందా తీరుపై కథనం. మండల కేంద్రమైన కొండాపూర్ సర్వే నంబరు 555లో 120 ఎకరాల విస్తీర్ణంలో అసైన్డ్ భూమి ఉంది. ఇక్కడ కొంత మంది పంటలు సాగు చేస్తున్నారు. జూనియర్ కళాశాల, మార్కెట్ గోదాంతో పాటు ప్రభుత్వ భవనాలు కట్టారు. మిగిలిన భూమిలో ఎర్రటి మొరం(మట్టి)పై వ్యాపారుల కన్ను పడింది. ఇదే మండలంలోని తొగర్‌పల్లిలో నూతన వెంచర్ల కోసం ఇక్కడి మొరాన్ని నిత్యం తరలిస్తున్నారు.

## అధికారుల అనధికారిక చర్యలతో

# అన్నదాతల ఇబ్బందులు

### ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో క్రయ విక్రయాల నిలిపివేత

**- ఉపాధి కోల్పోతున్న హమాలీలు, ఇతర కార్మికులు**



ఖమ్మం : రాష్ట్రంలోని ప్రధాన వ్యవసాయమార్కెట్లలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఒకటి. కానీ అధికా రులు తీసుకుంటున్న అనధికారిక నిర్ణయాలతో రైతులు, మార్కెట్‌లోని హమాలీలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో మార్కెట్‌లో ప్రతీ మిర్చి పంట తప్ప అపరాలు, పత్తి కొనుగోళ్లు యథావిధిగా జరిగేవి. కానీ మూడు, నాలుగు నెలలుగా రోజున పత్తి, అపరాల యార్డులకు కూడా ఎలాంటి సమాచారం, ప్రకటన ఇవ్వకుండానే సెల వులు ఇస్తుండటంతో విషయం తెలియక పంటలు అమ్ముకునేందు కు వస్తున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు తమకు వచ్చే ఉపాధి నష్టపోతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వ సెలవు దినాలు, ఆదివారం మాత్రమే సెలవులు ఉండి.. మిగతా రోజుల్లో క్రయవిక్రయాలు జరగాల్సి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా వారంలో ఐదు రోజులు మాత్రమే మార్కెట్ యార్డులను నడిపిస్తుతండటంతో సుదూర ప్రాంతాల నుంచి పంటలను అమ్మకానికి తీసుకువచ్చే రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. అదీగాక శని, ఆదివారాలు వరుసగా సెలవులు ఉంటుండటంతో ప్రతీ సోమవారం పంట ఎక్కువ మొత్తంలో వస్తుండటంతో వ్యాపారులు అదు ను చూసి ధర తగ్గిస్తున్నారు. ఫలితంగా రైతులకు ఆశించిన మేర ధరలు దక్కడంలేదన్న విమర్శలు వినిసిస్తున్నాయి. ఇప్పటి వరకు ప్రతీ మార్కెట్‌లో మిర్చి పంట మినహాయించి పత్తి, అపరాలు లావాదేవీలు యథావిధిగా జరిగేవి. ఇటీవల సెలవని ఎవరికి తెలియకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి పంటలను మార్కెట్ తీసుకొచ్చిన రైతులు మార్కెట్ మూసి ఉండటంతో తమ పంటలను వెనక్కు తీసుకెళ్లేందుకు రవాణా ఖర్చులు భరించలేక ఇక్కడే దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. వారికి తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే మార్కెట్ అధికారుల నుంచి అధికారికంగా పత్తి, అపరాల యార్డులకు సెలవు ప్రకటించకపోవడంపై పలు విమర్శలు వినిసిస్తున్నాయి. రెక్కాడితే గానీ డొక్కాడని మార్కెట్‌లో పని చేసే కార్మికులు సెలవుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్‌కు అప్రకటిత సెలవు ఉండటంతో మార్కెట్‌లో పని చేసే సుమారు 2 వేల మంది కార్మికలు ప్రత్యక్షంగా ఉపాధి కోల్పోతుండగా, మార్కెట్ ఉత్పత్తులపై ఆధారపడే చిన్న చిన్న పరిశ్రమలలో పని చేసే హమాలీలు, మహిళలు సుమారు వెయ్యి మందికి పైగా ఉపాధిని కోల్పోతున్నట్టు సమాచారం. కాగా రైతుల ఇబ్బందుల దృష్ట్యా మార్కెట్‌ను యథావిధిగా నడిపించాలని రైతులు, కార్మికులు, రైతు సంఘాలు కోరుతున్నాయి. నిత్యం పంటలతో కళకళలాడే మార్కెట్ సెలవు ఉండటంతో కళ తప్పిందని పలువురు పేర్కొంటున్నారు. మార్కెట్‌లో పత్తిని కొనుగోలు చేసే వ్యాపా రులకు (పత్తి ట్రేడర్లకు) చెల్లించిన జీఎస్టీ మళ్లీ చెల్లించాలని నోటీసులు రావడంతో వారు నిరసనగా గతంలో సుమారు 15 రోజుల పాటు పత్తి కొనుగోళ్లను నిరవధికంగా నిలిపి వేశారు. అనంతరం వారికి జీఎస్టీ నోటీసుల వ్యవహారం కొలిక్కి రాకపోవడంతో శనివారాలు క్రయవిక్రయాలు నిలిపేయాలని నిశ్చయించుకోవడంతో వారికి చాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు కూడా అండగా నిలవడంతో మార్కెట్‌ను అప్రకటిత బంద్ పెట్టినట్లు తెలుస్తోంది

# 'బాలవెలుగు'పై నిర్లక్ష్యపు చీకట్లు

**- ఉపాధ్యాయులు, సిబ్బందికి 11నెలలుగా అందని వేతనాలు**

**-నిధులు రాక సందిగ్ధంగా పాఠశాలల నిర్వహణ**

ఖమ్మం: సంపూర్ణ అక్షరాస్యతే ధ్యేయంగా పాఠశాలలు లేని మారుమూల గ్రామాల్లోని చిన్నారులకు అ,ఆల నుంచి ఐదోతరగతి వరకు విద్యాబుద్ధులు నేర్పించాలనే లక్ష్యంతో 1995లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బాలవెలుగు పాఠశాలలపై నిర్లక్ష్యపు చీకట్లు కమ్ముకున్నాయి. ఉపాధ్యాయులు, సిబ్బందికి వేతనాలు రాక.. నిర్వహణకు నిధుల్లేక నీరసించిపోతున్నాయి. ఈ పాఠశాలలు ప్రారంభమైన తొలిఏడాదిలో ఉమ్మడి జిల్లాలో 32 వేల మంది విద్యార్థులు చదువుకోగా.. అధికారుల కృషితో ప్రస్తుతం ఆ సంఖ్య కేవలం 1,168కు చేరుకుందంటే.. రోజురోజుకు వీధిబాలల సంఖ్య తగ్గుతోందనడానికి నిదర్శనం. ఇందులో అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కృషి ఎంతో దాగిఉంది. అలా ఇన్నేళ్లుగా విజయవంతంగా నడుస్తున్న బాలవెలుగు పాఠశాలల మనుగడ ప్రస్తుతం కష్టంగా మారింది. ఉమ్మడి జిల్లాలో 35 బాలవెలుగు పాఠశాలలుండగా.. వలస కుటుంబాలకు సంబంధించిన పిల్లలు ఒక్కో పాఠశాలలో 25 నుంచి 30మంది వరకు చదువుతున్నారు. మొత్తం 74మంది ఉపాధ్యాయులు, 15 మంది అసిస్టెంట్ క్లర్కులు, 38మంది ఆయాలు విధులు నిర్వర్తిస్తున్నారు. వారిలో ఉపాధ్యాయులు ఒక్కొక్కరికి నెలకు రూ. 7వేలు, సహాయకులకు రూ. 3500వేతనాలు ఇస్తున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో బాలవెలుగు పాఠశాలల నిర్వహణ కష్టతరంగా మారింది. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా నేటికీ వేతనాలు ఇవ్వలేదు. గతంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఇస్తున్నా స్థానిక అధికారి నిర్లక్ష్యంతో ఉపాధ్యాయులు పస్తులుంటున్నారు. దీంతో బాలవెలుగు ఉపాధ్యాయులు కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించడంతో 4 నెలల జీతాలను అందించారని పలువురు ఉపాధ్యాయులు వాపోయారు. పెండింగ్ వేతనాలతో పాటు గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని గత సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందించారు. వెంటనే ప్పందించిన కలెక్టర్ సంబంధిత




అధి కారిని పిలిచి వెంటనే వేతనాలు అందించాలని ఆదేశించారు. గతంలో ఈ బాలవెలుగు పాఠశాలలో చదువుకొన్న చిన్నారులు ప్రస్తుతం పాఠశాలలు మూతపడటంతో బాలకార్మికులుగా పనులకు వెళ్తున్నట్టు వాదనలు వినిపిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బాలవెలుగు పాఠశాలలను పునఃప్రారంభించి ఉపాధ్యాయులు, విద్యార్థులకు సమస్యలు లేకుండా చూడాలని పలువురు బాలవెలుగు ఉపాధ్యాయులు కోరుకుంటున్నారు. జిల్లాలో బాలవెలుగు పీడీగా ఉన్న అధికారి బాలవెలుగు పాఠశాలలను తీసేశారని, కేంద్ర ప్రభుత్వం నుంచి తమకు ఆదేశాలు వచ్చాయని చెబుతున్నట్టు సమాచారం. అయితే అలాంటి జీవో కానీ, ఉత్తర్వులు కానీ ఎక్కడా కనిపించడం లేదు. వాటిని ఇవ్వడానికి కూడా సదరు అధికారి ముందుకు రావడం లేదు. కేవలం నోటి మాటగా ఆదేశాలు జారీచేస్తూ చాలా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిధులు, సామగ్రి ఇవ్వని కారణంగా పాఠశాలలు మూతపడే పరిస్థితి నెలకొంది. అయితే ఆదేశాలకు సంబంధించిన జీవో కాపీ కానీ, ఆర్డర్స్ కానీ చూపించాలని కొందరు ఉపాద్యాయులు పీడీని కోరగా ఆమె చూపలేదని, దీంతో సదరు ఉపాధ్యాయులు ఆర్డర్ కాపీ వచ్చే వరకు విధులకు హాజరవుతున్నట్టు తెలిసింది. ఆ పాఠశాలలో విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్న భోజనాన్ని కూడా అందించడంలేది తెలిసింది. విద్యార్థులే ఇంటి నుంచి భోజనాన్ని తెచ్చుకోని పాఠశాలకు హాజరవుతున్నారు.

# భూముల అమ్మకంపైనే ఆదాయం ఆశలు

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టబోతోంది. గత ఏడాది కంటే భారీగా పద్దులు ఉండటం ఖాయంగా కనిపిస్తోంది. ఖర్చులు సరే.. మరి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది..? ఈ సందేహం అందరికీ వస్తుంది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఈ సారి ప్రజాకర్షక పథకాలను పెంచేందుకు ప్రజలపై ఓ మోస్తరుగా పన్నులు పెంచడంతో పాటు భూముల అమ్మి ఎక్కువగా నిధులు సమీకరించుకోవాలని చూస్తున్నట్లుగా తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే పన్నుల్లో తెలంగాణ వాటా 2.10 శాతం. ఈ ప్రకారం రూ. 21,470 కోట్లు తెలంగాణకు వస్తాయి. వీటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు.. ఇతర గ్రాంట్స్ కూడా కలిపి రాష్ట్రానికి రూ. 38 వేల కోట్లు మాత్రమే అందనున్నాయి. అప్పుల పరిమితిపై కూడా కేంద్రం నియంత్రణ విధించనుంది. ఈ ఏడాది కార్పొరేషన్ల పేరుతో చేసిన అప్పులను కూడా పరిగణనలోకి తీసుకుని వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిబంధనల ప్రకారం రావాల్సిన అప్పులను కూడా నియంత్రించడం ఖాయంగా కనిపిస్తోంది. అందుకే.. బడ్జెట్‌లో ఎంత మేర అప్పులను లక్ష్యంగా పెట్టుకున్నా.. వాటి లక్ష్యం మేర బహిరంగ మార్కెట్ రుణాలను సాధించుకోవడం అంత తేలిక కాదు. తెలంగాణ ప్రభుత్వ ఆదాయం పెంపునకు రకరకాల మార్గాలను



అన్వేషించినట్లుగా తెలుస్తోంది. అందులో ఇసుక లాంటి వాటి ధరల పెంపు దగ్గర్నుంచి చాలా మార్గాలను రెడీ చేసుకుంది. వరదల కారణంగా వాగులు, వంకలు, ప్రాజెక్టులు, నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక భారీగా పేరుకుపోయింది. దీంతో కొత్తగా ఇసుక రీచ్‌ల వేలం, రాయల్టి పెంచే అవకాశం ఉంది. గతంలో భూములు, ఇండ్లు, ప్లాట్ల మార్కెట్ విలువలను రెండేళ్లకు పట్టణాల్లో, మూడేళ్ల కోసారి గ్రామీణ ప్రాంతాల్లో సవరించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ఇటీవలే సవరించింది. ఎప్పుడైనా మార్కెట్ విలువలను పెంచుకునేందుకు వీలుగా ఈ నిర్ణ యం తీసుకోగా మరోసారి మార్కెట్ విలువల సవరణకు ఉన్న అవకాశాలను, సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నారు. తాజాగా స్టాంపులు–రిజిస్ట్రేషన్ల శాఖలో ఎల్ఆర్ఎస్‌లేని, అనుమతిలేని లే అవుట్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిల్చిపోవడం, సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో రాబడి తగ్గిపోవడంతో దీనిపై పున: సమీక్ష చేసి ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంది. హైదరాబాద్ శివార్లలో భూములను వేలం వేసి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు సమీకరించుకుంది. ఈ సారి జిల్లాల్లో కూడా భూములు వేలం వేయాలన్న ఆలోచన చేస్తోంది. నిరుపయోగ భూములు 32 జిల్లాల్లో గుర్తిం చిన వివరాల సేకరణ, అమ్మకం, రాజీవ్ స్వగృహ ఇండ్లు, కార్పొ రేషన్ పరిధిలోని భూముల అమ్మకం, దిల్‌కు సంబంధించిన భూములపై ఉన్న కేసును పరిష్కరించుకుని వీటి విక్రయాలు నిర్వహించి ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. తెలిసింది. అదేవిధంగా పలు శాఖల్లో పేరుకుపోయిన బకాయిలు, వన్‌టైం సెటిల్‌మెంట్లకు ఉన్న అవకాశాలు, కేంద్రం వద్ద ఉన్న బకాయిలను వసూలు చేసుకునే అవకాశాలతో బడ్జెట్‌లో అంచనాలను ప్రతిపాదించనున్నట్లుగా తెలుస్తోంది.

### అభివృద్ధి పనులు ప్రారంబించిన ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి :కాసిపేట మండలంలో పలు అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. మండలంలోని గట్రావుపల్లిలో 7 లక్షల 60 వేల రూపాయలతో హెల్త్ సబ్ సెంటర్ భవనం శంకు స్థాపన చేశారు, అనంతరం గట్రావుపల్లి నుండి సొనాపూర్ గ్రామా నికి వెళ్లే వంతెన పరిశీలించారు. సోనపూర్ గ్రామపంచాయితీ పరిధిలోని బాదుగూడలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు, రొట్టేపల్లి గ్రామంలో పంప్ హౌస్ వద్ద కొమురం భీమ్ గారి విగ్రహ ప్రతిష్టాపణ చేసి నివాళులు అర్పించారు. పల్లంగూడ గ్రామంలో మన ఊరు–మన బడి, మన బస్తి–మన బస్తి కార్యక్రమంలో బాగంగా 23 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. మండలంలో 58 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులను ఎమ్మెల్యే చిన్నయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ లక్ష్మి, వైస్ ఎంపీపీ విక్రమ్ రావు, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీలు రామ్ చందర్, చంద్రమౌళి, సర్పంచ్ లు రాజు, సుశీల, విజయ, సంపత్ నాయక్,స్వప్న , జంగు, బాదు, కవిత , ఉప సర్పంచ్లు తిరుపతి , సుమన్, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బోల్లు రమణా రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు పోషం, నాయకులు అనంత్ రావు, రామ్ చందర్ , ప్రేమ్ కుమార్ , సింగు, కార్యకర్తలు, ఎమ్మార్వో దిలీప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఇష్టారాజ్యంగా నిర్మాణాలు

**- పట్టణాల్లో అడ్డగోలుగా కొనసాగుతున్న భవన నిర్మాణాలు**

**- కొత్త మున్సిపల్ చట్టాన్ని సైతం లెక్కచేయని వైనం**

కామారెడ్డి : జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి పట్టణాల్లో ఇష్టారాజ్యంగా భవన నిర్మాణాలు కొనసాగు తున్నాయి. ఆయా పట్టణాల్లో కొత్తకొత్త కాలనీలు వెలుస్తుండడం, మున్సిపాలిటీ అంతకు అంతగా విస్తరిస్తుండడంతో భవన నిర్మాణాల సంఖ్య సైతం పెరుగుతోంది. అపార్ట్‌మెంట్‌ల కల్చర్ సైతం చాలానే వచ్చింది. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్రప్రభుత్వం గత రెండేళ్ల కిందట కొత్త మున్సిపల్ చట్టాన్ని అమలు చేసింది. కానీ జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో ఈ చట్టం అమలు కావడం లేదని విమర్శలు వస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై అధికారులు పట్టించుకోకపోవడంతో పట్టణాల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మూడు మున్సిపాలిటీల్లో భవన నిర్మాణాలకు దరఖాస్తు చేసుకున్న పలుచోట్ల దరఖాస్తులను మున్సిపల్ అధికారులు తిరస్కరించినప్పటికీ ఆ నిర్మాణాలు కొనసాగు తునే ఉన్నాయి. స్థానిక నేతల అండదండలతో అనుమతులు లేకున్నా నిర్మాణాలు చేపడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. దీంతో ఆయా మున్సిపాలిటీలకు రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణాల అనుమతులకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఈ విధానం అమలవుతునే ఉంది. ఆయా పట్టణాల్లో ఎవరైన నిర్మాణాలు చేపట్టాలంటే అనుమతి కోసం మీ సేవలోని టీఎస్ బీపాస్ ద్వారా దర ఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే జిల్లాలోని మూడు మున్సిపాలిటీల నుంచి భవన నిర్మాణాలకు భారీగా దరఖాస్తులు వస్తున్నట్లు తెలుస్తోంది. కొత్త మున్సిపల్ చట్టం నిబంధనల ప్రకారం 120 గజాల స్థలం ఉన్నవారు ఇళు కట్టుకోవాలంటే 1.5 మీటర్ల సెట్‌బ్యాక్ వదలిపెట్టాలి. రోడ్డు 30 అడుగులు ఉంటే ఇరువైపుల 5 అడుగుల చొప్పున స్థలాన్ని మున్సిపాలిటీకి అటాచ్ చేయాలి. ప్రధాన రహదారి అయితే ఈ సెట్ బ్యాక్ మూడు మీటర్లు ఉండాలి. ఈ నిబంధనలు అన్ని కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాహనాల పార్కింగ్ కోసం సెల్లార్‌లు ఏర్పాటు చేస్తూ అందులో వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేస్తున్నారు. మరికొన్ని చోట్ల నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణాలు చేస్తున్నారు. రోడ్ల



అంచువరకు నిర్మాణాలు చేపడుతున్నారు. అంతేకాకుండా బల్దియాలో పార్కింగ్ స్థలాలు కనిపించడం లేదు. హోటల్‌లు, ఆసుపత్రులు, వ్యా పార సముదాయాలు, పాఠశాలలు, కళాశాలల నిర్మాణాలు అయితే నూతన చట్టం ప్రకారం 25 శాతం స్థలాన్ని పార్కింగ్‌కు కేటాయించాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు ఎక్కడా కూడా అమలు కావడం లేదు. పట్టణ ప్రణాళిక విభాగంతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్న జిల్లా కేంద్రంతో పాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి పట్టణాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రంలో జీప్లస్ 2, జీప్లస్ 3, జీప్లస్ 4 అనుమతి తీసుకుని నిర్మించుకుంటున్న ఇళ్ల మీద నీళ్ల ట్యాంకుల నిర్మాణం పేరుతో అదనపు స్లాబ్‌లు వేస్తున్నారు. వాస్తవానికి ట్యాంక్ నిర్మిస్తే దాని కింద ఇంటి నిర్మాణం ఉండకూడదు. ఉంటే అదనపు గదిగా పరిగణిస్తారు. దీంతో దాని అక్రమ కట్టడం కింద లెక్క కడతారు. ఇలా అనుమతి ఒకలా తీసుకుంటూ నిర్మాణాలు మరోలా చేపడుతున్నారు. ఇలాంటి వాటిని కొందరు కౌన్సిలర్‌లు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. సదరు ఇంటి యజమానుల వద్ద లక్షల్లో డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ వారు అడిగినంత ఇవ్వకుంటే మున్సిపల్ సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి పనులు ఆపివేయిస్తున్నారు. దీంతో చేసేదేమిలేక సదరు యజమానులు స్థానిక కౌన్సిలర్‌లకు ముడుపులు ఇచ్చుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంకా కొందరు అయితే మున్సిపల్ నుంచి అనుమతులు తీసుకోకపోవడమే కాకుండా కనీసం నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపాలిటీలకు చెందిన డ్రైనేజీ, రోడ్లను కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతున్నట్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు వెళ్తున్నాయి. కానీ స్థానిక నేతల ఒత్తిళ్లతో అధికారులు వెనుకడుగు వేస్తుండడంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదని తెలుస్తోంది.

# అభివృద్ధికి ఆటంకంగా నిధుల లేమి

**పంచాయతీల్లో పేరుకుపోయిన సమస్యలు**



ఖమ్మం : దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఈ సారి బడ్జెట్‌లోనైనా పరిష్కారం దక్కుతుందని ఉమ్మడి జిల్లా వాసులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండటం, సోమవారం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో జిల్లా నేతలు గళం వినిపించాలని, గత హామీలతో పాటు తాజా ఇచ్చిన హామీలను నెరవేర్చేం దుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు కేటాయింపు చేస్తారని ఆకాంక్షిస్తున్నారు. వచ్చేదిఎన్నికల ఏడాది కావడంతో.. ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు ప్రవేశపెట్టబోయే బడ్జెట్ అందుకు అనుగుణంగా ఓటర్లను ఆకట్టుకునేలా ఆకర్షణీయ పథకాలు తెస్తారని, సాగు, తాగు నీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఉమ్మడిజిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ సాగునీటి ఎత్తిపోతల, సీతమ్మసాగర్ బ్యారేజీ నిర్మాణానికి భారీగా నిధుల అవసరం ఉంది. గతేడాది జూనలోనే సీతారామా ద్వారా సాగునీరు అందాల్సి ఉన్నా కరోనా పరిస్థితులు, నిధుల సమస్యతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. సుమారు రూ. 13,500 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమై ఆరేళ్లు దాటింది. ఇప్పటి వరకు రూ. 6,200 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇంకా సగం నిధులు మంజూరు కావాల్సిఉంది. ప్రస్తుతం రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషనతోపాటు ఆంధ్రాబ్యాంకు, పవర్ ఫైనాన్స కార్పొరేషన్ల ద్వారా రుణాలు తీసుకుని పనులు నిర్వహిస్తున్నారు. 36టీఎంసీలగోదావరి నీటిని నిల్వచేసేలా ఇక రూ. 2,700కోట్లతో సీతమ్మసాగర్ పనులు చేపట్టారు. దీనిలో ఇప్పటి వరకు సుమారు రూ. 500కోట్లు మంజూరయ్యాయి. ఈసారిబడ్జెట్‌లో నీటిపారుదల శాఖ సుమారు రూ. వెయ్యికోట్లు అవసరమని ప్రతిపాదన చేసినట్టు సమాచారం. ఖమ్మంజిల్లా పరిధిలో కూడా సీతమ్మసాగర్ కాలవను పాలేరుకు అనుసంధానం చేసే పనులకు రూ. 500కోట్లపైగా నిధులు అవసరం ఉండగా.. ఇవన్నీ మంజూరైతేనే ప్రాజెక్టు లక్ష్యం పూర్తయ్యే అవకాశం ఉంది. అలాగే తాలిపేరు, పెదవాగు, కిన్నెరసాని, బయ్యారం చెరువు, వైరా, బేతుపల్లి, లంకాసాగర్, పాలేరు ఇరిగేషన ప్రాజెక్టుల ఆధునీకరణ పనులకు ప్రాజెక్టు నిర్వాహణ, నాగార్జునసాగర్ ఎడమకాలువ ఆధునికీకరణకు నిధులు అవసం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్తగూడెంలో మెడికల్ కళాశాల ప్రారంభమవగా, ఖమ్మం మెడికల్ కళాశాల వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభం కానుంది. అయితే కొత్తగూడెంమెడికల్ కాలేజీకి అధునాతన భవనాల నిర్మాణం, వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాల్సి ఉంది. అలాగే ఖమ్మం కళాశాల కోసం తాత్కాలికంగా ఖమ్మం పాత కలెక్టరేట్, జిల్లా ఆసుపత్రిలోని కొన్ని భవనాలను కేటాయించగా.. వచ్చే విద్యాసంవత్సరంనుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. ఇక్కడ భవనాల నిర్మాణానికి, వసతులకు, ల్యాబ్‌లు ఏర్పాటుకు రూ. వెయ్యికోట్ల వరకు నిధులు అవసరం ఉంటుంది. ప్రస్తుత అవసరాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయింపును బట్టి మెడికల్ కాలేజీలో సౌకర్యాలు ఏర్పడనున్నాయి. గతనెలలో సమీకృత కలెక్టరేట్ల ప్రారంభోత్సవాల కోసం ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇరు జిల్లాలపై వరాల జల్లు కురిపించారు. కానీ వాటిని నెరవేర్చేందుకు అవసరమైన నిధుల కేటాయింపుపై ఎలాంటి ప్రకటనలు చేయలేదు. దీంతో ఈ బడ్జెట్‌లో వాటి ప్రస్తావన ఉంటుందని అంతా ఆశిస్తున్నారు. జనవరి 12న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ప్రారంభం సందర్భంగా సీఎం వచ్చి పలు పనులకు, స్థానిక సంస్థలకు నిధులిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగూడెంలో మైనింగ్ కళాశాలను పూర్తిస్థాయి ఇంజనీరింగ్ కళాశాలగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కానీ జీవో విడుదల చేయలేదు. దీనికోసం రూ. 110కోట్లతో కలెక్టర్‌కు ప్రతిపాదనలు సమర్పించారు. ఇక జిల్లాలో 481 పంచాయతీలకుగాను ప్రతీ పంచాయతీకి రూ. 10లక్షలు ఇస్తామనగా వాటి కోసం సర్పంచలు ఆశగా ఎదురుచూస్తున్నారు. అలాగే పాల్వంచ, కొత్తగూడెం మునిసిపాలిటీల అభివృద్ధికి రూ. 40కోట్లు, ఇల్లెందు, మణుగూరు మునిసిపాలిటీలకు రూ. 25కోట్ల చొప్పున మంజూరుచేస్తామని ప్రకటించారు. ఆ నిధులొస్తేనే అభివృద్ధి పనులు జరిగే అవకాశం ఉంది. అలాగే కొత్తగూడెం జర్నలిస్టులకు ఇళ్లస్థలాల హామీ ఇచ్చినా జీవో ఇవ్వలేదు. జిల్లా అధికారులు సింగరేణి స్థలాన్ని పరిశీలించినా ఆ కలనెరుతుందో లేదోనన్న అనుమానాలున్నాయి

# డయల్ 100ను వినియోగించుకోవాలి

ఎదులాపురం : జిల్లా ప్రజలందరు డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో పోలీసు అసోసియేషన్ 2023 సంవత్సర నూతన క్యాలెండర్‌ను అధికారులతో కలిసి ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపద సమయంలో బాధిత ప్రజ లకు జిల్లా పోలీసులు అండగా ఉండాలన్నారు. ఆపత్కాలంలో డయల్ 100ను సంప్రదిస్తే ఐదు నిమిషాల లోపు పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ డీఎస్పీలు వీ ఉమేందర్, పోతారం శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ జే కృష్ణమూర్తి, రిజర్వ్ సీఐ డీ వెంకటి, ఎస్ఐ అన్వర్ ఉల్ హక్, అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సభ్యులు గిన్నెల సత్యనారాయణ, చిందం దేవిదాస్, కే అనసూయ తదితరులు ఉన్నారు. డీసీఆర్బీ (డిస్టిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో) డీఎస్పీగా పోతారం శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరిం చారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డికి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఆసిఫాబాద్ జిల్లా డీసీఆర్బీ సీఐగా విధులు నిర్వర్తించి గత నెల 27వ తేదీన డీఎస్పీగా పదోన్నతి పొందారు.

# సౌత్ ఆఫ్రికా వికెట్ కీపర్ అరుదైన రికార్డ్?

ప్రస్తుతం భారత జట్టు సౌత్ ఆఫ్రికా పర్యటనలో ఉంది అన్న విషయం తెలిసిందే. ఇక ఈ పర్యటనలో భాగంగా మూడు ఫార్మాట్లలో కూడా మ్యాచ్లు ఆడుతుంది టీమిండియా. ఈ క్రమంలోనే ఇప్పటికే t20 ఫార్మాట్ తో పాటు వన్డే ఫార్మాట్ లోని ద్వైపాక్షిక సిరీస్లను ముగించుకుంది అని చెప్పాలి. అయితే మొదటిసారి అటు మూడు ఫార్మట్లకు ముగ్గురు కెప్టెన్లతో బరిలోకి దిగింది టీం ఇండియా ఏకంగా టి20 ఫార్మాట్కు సూర్య కుమార్ యాదవ్ వన్డే ఫార్మాట్కు కేఎల్ రాహుల్, ఇక టెస్ట్ ఫార్మాట్ కు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ సారధ్య బాధ్యతలను నిర్వహిస్తున్నారు. అయితే టి20 సిరీస్ ను 1-1 తో సమం చేసుకున్న భారత జట్టు.. వన్డే సిరీస్ లో మాత్రం 2-1 తేడాతో ఏకంగా సఫారీలను వారి సొంత గడ్డ మీదే ఓడించి సిరీస్ ను సొంతం చేసుకుంది. ఇక జనవరి 26వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే టెస్టు సిరీస్ లో ఆతిథ్య సౌతాఫ్రికా తో తలబడేందుకు సిద్ధమవుతుంది టీమిండియా అయితే ఇక ఇటీవల జరిగిన వన్డే సిరీస్ లో అటు టీమ్ ఇండియా ప్లేయర్స్ తో పాటు సౌత్ ఆఫ్రికా ప్లేయర్లు కూడా పలు రికార్డులు కొల్లగొట్టారు అని చెప్పాలి. ఈ క్రమంలోనే సౌత్ ఆఫ్రికా వికెట్ కీపర్ హేన్రిచ్ క్లాసేన్ తన క్లాసిక్ ఆటతీరుతో ఒక అరుదైన రికార్డును సృష్టించాడు. ఒక క్యాలెండర్ ఇయర్లో అత్యధిక స్ట్రైక్ రేటుతో బ్యాటింగ్ చేసిన ఆటగాడిగా నిలిచాడు క్లాసేన్. ఏకంగా



140.66 స్ట్రైక్ గ్రేడ్ తో బ్యాటింగ్ చేసి 900 పరుగులు సాధించాడు. ఈ క్రమంలోనే ఇలా అత్యధిక స్ట్రైక్ రేటుతో బ్యాటింగ్ చేసిన ఆటగాడిగా అగ్రస్థానంలో నిలిచాడు. ఆ తర్వాత స్థానంలో ఏ బి డివిలియర్స్ 137.91 స్ట్రైక్ రేట్, బెయిర్ స్టో 118.22, రోహిత్ 117.07, జయ సూర్య 113.59, మార్కరమ్ 113.26, వార్నర్ 112.66 స్ట్రైక్ రేటుతో ఈ ఘనత సాధించిన ప్లేయర్లుగా తర్వాత స్థానంలో ఉన్నారు.

# డివిలియర్స్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా ఏ ఆటగాడికి ఎప్పుడు ఎలా అదృష్టం వరిస్తుంది అని చెప్పడం చాలా కష్టం. ఎందుకంటే ఏకంగా ఐపీఎల్ వేలంలో కొంతమంది ప్లేయర్లు ఊహకందని రీతిలో భారీ ధర పలకడం కూడా జరుగుతూ ఉంటుంది అని చెప్పాలి. ఇక ఇటీవల 2024 ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ కు సంబంధించి మినీ వేలం ప్రక్రియ జరిగింది. దుబాయ్ వేదికగా జరిగిన ఈ మినీ ఆక్షన్ లో ఆస్ట్రేలియా ప్లేయర్లు ఎవరు ఊహించనీ విధంగా రికార్డు స్థాయి ధర పలికారు అని చెప్పాలి. అయితే చాలా ఏళ్ల తర్వాత ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్ లాంటి ప్లేయర్లు ఐపీఎల్ వేలంలో అందుబాటులో ఉన్నారు. అయితే ఈ స్టార్ ప్లేయర్లకు భారీ ధర పలుకుతుందని అందరూ ఊహించారు.

కానీ ఏకంగా ఐపీఎల్ ప్రైస్ మనీ అయినా 20 కోట్ల కంటే ఎక్కువ ధర పలుకుతుంది మాత్రం ఎవరు కలలో కూడా అనుకోలేదు. ఏకంగా ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ను రూ. 20.5 కోట్లు పెట్టి సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు దక్కించుకుంటే.. ఏకంగా రూ. 24.75 కోట్లతో కోల్కతా జట్టు స్టార్ బౌలర్ స్టార్క్ ను జట్టులో చేర్చుకుంది. ఈ క్రమంలోనే ఇక ఈ ఆస్ట్రేలియా ప్లేయర్లకు భారీ ధర దక్కడం గురించి ప్రస్తుతం భారత క్రికెట్లో చర్చ జరుగుతుంది. ఎంతోమంది ఐపీఎల్ మాజీ మాజీ ప్లేయర్లు కూడా ఈ విషయంపై స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ ఉన్నారు అని చెప్పాలి. ఇక ఇదే విషయం గురించి



స్పందించిన సౌత్ ఆఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబి డివిలియర్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆస్ట్రేలియా బౌలర్లు మిచెల్ స్టార్క్, కమిన్స్ లకు భారీ ధర పలకడం షాకింగ్ గా ఉంది అంటూ చెప్పుకొచ్చాడు డివిలియర్స్. వారిద్దరూ నాణ్యమైన బౌలర్లే కానీ అంత భారీ మొత్తం చెల్లించడం ఏంటో నాకు అర్థం కావట్లేదు.

# చెన్నై కోసం పోరాడుతా



ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలో మోస్ట్ సక్సెస్ఫుల్ టీం గా కొనసాగుతూ ఉంది చెన్నై సూపర్ కింగ్స్. ఏకంగా ఐదుసార్లు టైటిల్ గెలిచింది అని మాత్రమే అందరూ చూస్తూ ఉంటారు. కానీ ఐపిఎల్ లో ఏ టీం కి సాధ్యం కాని రీతిలో ఎక్కువసార్లు ఫైనల్ వరకు వెళ్లిన జట్టుగా.. ఎక్కువ సార్లు ప్లే ఆఫ్ లో అర్హత సాధించిన జట్టుగా కూడా చెన్నై సూపర్ కింగ్స్ కొనసాగుతోంది. మహేంద్రసింగ్ ధోని సారద్యంలో తిరుగులేని టీం గా అవతరించింది అని చెప్పాలి. చెన్నై సూపర్ కింగ్స్ పని అయిపోయింది అని ఎంతోమంది హేళన చేసిన ప్రతిసారి కూడా ఏకంగా టైటిల్ విజేతగా నిలిచి అందరి నోళ్ళు మూయించింది.

అయితే ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ సీజన్లోనూ ఇక చెన్నై సూపర్ కింగ్స్ మరోసారి ఐపీఎల్ టైటిల్ అందుకుంది అన్న విషయం తెలిసిందే. ఇప్పుడు 2024 ఐపీఎల్ టైటిల్ గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతుంది. అయితే ఇటీవల జరిగిన వేలంలో ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు యాజమాన్యం.. ఎంతో మంది ప్లేయర్లను టీం లోకి తీసుకుంది అని చెప్పాలి. ఈ క్రమంలోనే యువ ఆటగాడు సమీర్ రిజ్విని ఏకంగా కోట్ల రూపాయల ధర చెల్లించి మరి జట్టులో చేర్చుకుని చెన్నై సూపర్ కింగ్స్ ఇక ఇలాంటివి ఆటగాడికి ఛాన్స్ ఇచ్చింది అంటే ఇతనిలో ఏదో ప్రతిభ ఉండే ఉంటుంది అని అందరూ అనుకుంటూ ఉన్నారు. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు సమీర్ రిజ్వి ఇండియా మాజీ క్రికెటర్ సురేష్ రైనా లాగే జట్టు విజయాల కోసం కృషి చేస్తాను అంటూ సమీర్ రిజ్వి చెప్పుకొచ్చాడు. నన్ను అందరూ రైట్ హ్యాండెడ్ రైనా అని పిలుస్తారు.

# గిల్ కు కెప్టెన్సీ ఇవ్వడంపై.. కోచ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్?



2024 ఐపీఎల్ సీజన్ పై అభిమానులు అంచనాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఎందుకంటే ఆయా ఫ్రాంచైజీలు తీసుకుంటున్న నిర్ణయాలే ఇందుకు కారణం అని చెప్పాలి. ఏకంగా జట్టుకు కెప్టెన్లుగా ఉన్న వారిని మార్చుతూ నిర్ణయాలు తీసుకుంటున్నాయ్ ఆయా ఫ్రాంచైజీలు. దీంతో కొత్త కెప్టెన్స్ సారాధ్యంలో ఆయా టీమ్స్ ఎలాంటి ప్రదర్శన చేయబోతున్నాయి అన్నది హాట్ టాపిక్ గా మారిపోయింది అని చెప్పాలి. అయితే అటు గుజరాత్ టైటాన్స్ కి కూడా కొత్త సారధిని నియమించాల్సిన పరిస్థితి వచ్చింది. గుజరాత్ టైటాన్స్ జట్టు ఐపిఎల్ లోకి ఎంట్రీ ఇచ్చిన రెండు సీజన్ లలోనే ఏకంగా ఛాంపియన్ టీం గా అవతరించింది. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో మొదటి ప్రయత్నంలోనే ఛాంపియన్గా నిలిచిన గుజరాత్.. ఇక రెండో ప్రయత్నంలో ఫైనల్ వరకు వెళ్లి ఇక రన్నరప్ తో సరిపెట్టుకుంది అని చెప్పాలి. అయితే 2024 లో కూడా గట్టి పోటీ ఇస్తుంది అనుకుంటున్న సమయంలో ఏకంగా గుజరాత్ కెప్టెన్ గా కొనసాగుతున్న హార్దిక్ పాండ్యా ఆ టీం నుంచి తప్పుకున్నాడు. ముంబై ఇండియన్స్ లోకి వెళ్లి ఆ జట్టు కెప్టెన్సీ బాధ్యతలను అందుకున్నాడు. దీంతో ఇక గుజరాత్ జట్టులో విలియంసన్ లాంటి సీనియర్ ప్లేయర్లు ఉన్నప్పటికీ యువ ఆటగాడు గిల్ చేతిలో కెప్టెన్సీ పెట్టింది ఆ ఫ్రాంచైజీ. ఈ క్రమంలోనే అతను కెప్టెన్సీ తో ఎలా ఆకట్టుకుంటాడో అన్నది ఆసక్తికరంగా మారిపోయింది అని చెప్పాలి. ఇదే విషయం గురించి ఆ జట్టు కోచ్ ఆశిష్ నెహ్రా స్పందించాడు. హార్దిక్ పాండ్యా స్థానాన్ని గిల్ భర్తీ చేయగలడు అనే నమ్మకం ఉంది అంటూ చెప్పుకొచ్చాడు గిల్ పై పూర్తి విశ్వాసం ఉంది. అందుకే అతన్ని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ చేశాం అంటూ తెలిపాడు.

# టీమిండియా ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్..?

ప్రస్తుతం భారత జట్టు సౌత్ఆఫ్రికా పర్యటనలో ఉంది అన్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా మూడు ఫార్మట్ లలో కూడా సిరీస్ లు ఆడుతుంది ఇప్పటికే పరిమిత ఓవర్ల ఫార్మాట్ లో ఆడాల్సిన సిరీస్లను ముగించుకుంది టీం ఇండియా. ఇక డిసెంబర్ 26వ తేదీ నుంచి కూడా రెండు టెస్ట్ మ్యాచ్ల సిరీస్ ఆడబోతుంది అని చెప్పాలి. అయితే ఈ సిరీస్ కి ముందు అటు భారత జట్టుకు వరుసగా షాకులు తగులుతూనే ఉన్నాయి. ఎందుకంటే జట్టు లో ఉన్న స్టార్ ప్లేయర్లందరూ కూడా గాయాల బారిన పడి దూరమవుతున్నారు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఇక స్టార్ బౌలర్గా కొనసాగుతున్న షమి.. చీలమండ గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో ఇక ఈ టెస్ట్ సిరీస్ కి దూరమయ్యాడు. ఋతురాజ్ గైక్వాడ్ కూడా చేతివేళ్ళకు గాయం కావడంతో చివరికి ఈ సిరీస్ నుంచి తప్పుకున్నాడు అన్న విషయం తెలిసిందే. ఇలా వరుసగా కీలక ఆటగాళ్లు దూరం అవుతూ ఉండడంతో.. భారత జట్టుకు షాకులు తగులుతూనే ఉన్నాయి. అయితే జట్టులో కీలక ప్లేయర్గా కొనసాగుతున్న విరాట్ కోహ్లీ కూడా టెస్టు సిరీస్లో ఆడతాడా లేదా అనే విషయంపై కన్ఫ్యూషన్ నెలకొంది అని చెప్పాలి. ఎందుకంటే ఇటీవల ఏకంగా ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా స్వదేశానికి వెళ్ళాడు విరాట్ కోహ్లీ. ఈ క్రమంలోనే అతను తిరిగి వస్తాడా లేదా అనేదానిపై కాస్త కన్ఫ్యూజన్ నెలకొంది అని చెప్పాలి. దీంతో విరాట్ కోహ్లీ లాంటి కీలక ప్లేయర్ లేకుండా దక్షిణాఫ్రికా పై




టీమ్ ఇండియా టెస్ట్ సిరీస్ లో విజయం సాధించడం కష్టమేనని క్రికెట్ విశ్లేషకులు కూడా అంచనా వేశారు. ఈ క్రమంలోనే ఈ విషయంపై టీమ్ ఇండియా అభిమానులందరికీ కూడా ఒక గుడ్ న్యూస్ అందింది అని చెప్పాలి. ఈనెల 24వ తేదీన జట్టుతో చేరబోతున్నాడు విరాట్ కోహ్లీ. ఇక సౌత్ ఆఫ్రికా గడ్డపై ప్రాక్టీస్ షురూ చేయబోతున్నాడు అన్న విషయం తెలిసిందే. దీంతో ఇక ఈనెల 26వ తేదీ నుంచి దక్షిణాఫ్రికా తో జరిగే టెస్ట్ సిరీస్లో విరాట్ కోహ్లీ బరిలోకి దిగడం ఖాయం అన్నది తెలుస్తుంది.

# అర్షదీప్ సాధించిన రికార్డులు ఇవే?

ప్రస్తుతం భారత జట్టు సౌత్ ఆఫ్రికా పర్యటనలో ఉంది. ఇక ఈ పర్యటనలో భాగంగా మూడు ఫార్మట్లలో కూడా సిరీస్ లు ఆడుతుంది అన్న విషయం తెలిసిందే. అయితే మొదటిసారి భారత జట్టు మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లతో బరిలోకి దిగింది. టీ20 ఫార్మాట్ కు సూర్య కుమార్ యాదవ్ సారథ్యం వహించగా. వన్డే ఫార్మాట్కు కేఎల్ రాహుల్ ఇక టెస్టు ఫార్మాట్ కి రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ కెప్టెన్సుగా వ్యవహరించబోతున్నారు. అయితే ఇప్పటికే t20 వన్డే ఫార్మాట్లను ముగించుకుంది టీం ఇండియా. జనవరి 26వ తేదీ నుంచి కూడా టెస్ట్ ఫార్మాట్ ప్రారంభం కాబోతుంది అని చెప్పాలి. అయితే టి20, వన్డే ఫార్మట్లలో సీనియర్ ప్లేయర్లకు విశ్రాంతి ప్రకటించడంతో ఎంతోమంది యువ ఆటగాళ్లకు చాన్స్ దక్కింది. అయితే చాలా గ్యాప్ తర్వాత ఇలా టీమ్ ఇండియాలో అవకాశాలు దక్కించుకున్న యువ ఆటగాళ్లు.. తమ ఆట తీరుతో అదరగొడుతున్నారు అని చెప్పాలి. ముఖ్యంగా వన్డే ఫార్మాట్లో ఛాన్స్ దక్కించుకున్న టీమిండియా ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ అయితే మెరుపులాంటి బంతులు విసురుతూ ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నాడు. ఈ క్రమంలోనే అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఇక ఈ వన్డే



సిరీస్ లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును కూడా దక్కించుకున్నాడు అర్షదీప్. ఇలా తన బౌలింగ్ తో ఆకట్టుకున్న అర్షదీప్ పలు రికార్డులు నమోదు చేశాడు. సౌత్ ఆఫ్రికా తో ఆడిన వన్డే మ్యాచ్ లలో 4 కంటే ఎక్కువ వికెట్లు రెండుసార్లు తీసిన బౌలర్ల జాబితాలో చేరాడు ఇక ఇందులో చాహల్, కుల్దీప్ మూడుసార్లు ఈ ఘనత సాధించి తొలి స్థానంలో ఉన్నారూ అని చెప్పాలి అంతేకాదు ఒక సిరీస్ లో అత్యధిక వికెట్లు తీసిన ప్లేయర్లలో రెండవ స్థానంలో నిలిచాడు. కాగా 2011లో మూనాఫ్ పటేల్ 11 వికెట్లు పడగొట్టాడు అని చెప్పాలి.

# ఆ బలహీనతలను అధిగమించాడు



ప్రస్తుతం భారత జట్టు సౌత్ఆఫ్రికా పర్యటనలో ఉంది. ఇక ఈ పర్యటనలో భాగంగా టీమిండియా వరుసగా ద్వైపాక్షిక సిరీస్ లు ఆడుతుంది అని చెప్పాలి. ఇక ఇప్పటికే పరిమిత ఓవర్లో ఫార్మాట్లో సిరీస్ లని ముగించుకున్న టీమిండియా..డిసెంబర్ 26వ తేదీ నుంచి కూడా టెస్టు సిరీస్ మొదలుపెట్టబోతుంది. ఈ క్రమంలోనే ఈ టెస్ట్ సిరీస్ లో ఎవరు విజయం సాధిస్తారు అనే విషయం కూడా హాట్ టాపిక్ గా మారిపోయింది. అయితే ఇక సొంత గడ్డపై సౌత్ ఆఫ్రికా జట్టును ఓడించడం అంత సులువైన విషయం కాదు.. కానీ ప్రస్తుతం భారత ప్లేయర్లు అందరూ కూడా ఫుల్ ఫామ్ లో ఉండడంతో.. ఇరు జట్ల మధ్య హోరాహోరీ పోరు జరగడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు కూడా అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ టెస్ట్ సిరీస్ లో ఏ ఆటగాడు ప్రదర్శన ఎలా ఉంటుంది అనే విషయంపై ఎంతో మంది మాజీ క్రికెటర్లు కూడా తమ అభిప్రాయాలను రివ్యూల రూపంలో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఉన్నారు అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఇలాంటి రివ్యూలు కాస్త ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారిపోతున్నాయి. అయితే గత కొంతకాలం నుంచి అటు టెస్ట్ ఫార్మాట్లో మ్యాచ్లు ఆడనీ టీమ్ ఇండియా ప్లేయర్లు ఇక ఇప్పుడు సౌత్ ఆఫ్రికా తో టెస్ట్ సిరీస్ లో ఎలాంటి ప్రదర్శన చేయబోతున్నారు అన్నది కూడా హాట్ టాపిక్ గా మారిపోయింది. ఇక ఇటీవల ఈ టెస్ట్ సిరీస్ గురించి స్పందించిన టీమిండియా మాజీ ఆటగాడు మంజ్రేకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ ఆట తీరు గురించి మాట్లాడాడు. లెఫ్ట్ ఆర్మ్ పైసర్ల బౌలింగ్లో బాగా ఆడలేడు అనే బలహీనతలను రోహిత్ శర్మ అధిగమించాడు అంటూ మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు. మిచెల్ స్టార్క్, షాహిన్ అఫ్రిది బౌలింగ్లో అద్భుతంగా ఆడుతున్నాడు అంటూ కొనియాడాడు ఈ క్రికెట్ లెజెండ్ ప్రస్తుతం అతనోక అత్యుత్తమ టెస్టు ప్లేయర్గా కనిపిస్తున్నాడు అంటూ ప్రశంసలు కురిపించాడు. కాగా గత ఏడాది ఇంగ్లాండ్ తో జరిగిన టెస్ట్ సిరీస్ లో టాప్ స్కోరర్ గా నిలిచాడు రోహిత్ శర్మ. ఇక ఇప్పుడు సౌత్ ఆఫ్రికా టెస్ట్ సిరీస్ లోను రోహిత్ రాణిస్తాడు అంటూ మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు.

## రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో..
# టీంలోకి ఎవరొస్తున్నారో తెలుసా?

ప్రస్తుతం సౌతాఫ్రికా పర్యటనలో ఉన్న టీమ్ ఇండియాకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. జట్టులో కీలక ఆటగాళ్లుగా కొనసాగుతున్న ప్లేయర్లు.. చివరికి కీలకమైన మ్యాచ్లకు దూరమవుతూ ఉండడం చూస్తూ ఉన్నాం. అయితే ఇక ఈ పర్యటనలో భాగంగా మూడు ఫార్మట్లలో కూడా సిరీస్ లు ఆడుతుంది టీమిండియా. ఇప్పటికే పరిమిత ఓవర్ల ఫార్మాట్లో ఆడాల్సిన సిరీస్లను ముగించుకుంది అని చెప్పాలి. డిసెంబర్ 26వ తేదీ నుంచి కూడా అటు ఆతిథ్య సౌత్ ఆఫ్రికా తో రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ జరగబోతుంది. అయితే ఈ టెస్ట్ సిరీస్ కోసం ఎంపికైన ఆటగాళ్లు గాయాల బారిన పడుతూ జట్టుకు దూరమవుతూ ఉన్నారు. దీంతో టీమ్ ఇండియా వ్యూహాలు



మొత్తం తారుమారు అవుతూ ఉన్నాయని చెప్పాలి. ఇప్పటికే మహమ్మద్ షమీ గాయం కారణంగా జట్టుకు అందుబాటులో ఉండలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు ఇషాన్ కిషన్ కూడా వ్యక్తిగత కారణాలతో ఇక జట్టు నుంచి తప్పుకొని స్వదేశానికి వెళ్ళిపోయాడు. ఇక ఇటీవలే మరో కీలక ప్లేయర్ ఋతురాజ్ గైక్వాడ్ కూడా ఈ టెస్ట్ సిరీస్ కు నుంచి దూరమయ్యాడు అన్న విషయం తెలిసిందే. ఇటీవల అతని చేతి వేలికి గాయం కావడంతో చివరికి టెస్ట్ సిరీస్ కు అందుబాటులో ఉండని పరిస్థితి. అయితే ఇక ఋతురాజ్ గైక్వాడ్ జట్టుకు దూరమైన నేపథ్యంలో అతని స్థానంలో ఎవరికి చోటు దక్కుతుంది అన్నది ఆసక్తికరంగా మారిపోయింది. ఎన్నో రోజుల నుంచి టీమ్ ఇండియాలో చోటు కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న సర్ఫరాజ్ ఖాన్ ను సెలెక్టర్లు ఎంపిక చేసే అవకాశం ఉందని అనుకున్నప్పటికీ ఇటీవల మరో ఆటగాడిని టీం లోకి తీసుకున్నారు సెలెక్టర్లు. రుతురాజ్ స్థానంలో అభిమన్యు ఈశ్వరన్ ను సెలెక్ట్ చేసినట్లు సమాచారం.

## రెజ్లర్లకు పెరుగుతున్న మద్దతు..
# తానూ పద్మశ్రీ వెనక్కిచ్చేస్తానన్న వీరేందర్ సింగ్

భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ఎన్నికలు కుస్తీ రంగంలో కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల క్రితమే ముగిసిన ఈ ఎన్నికలలో మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ ఎన్నికను నిరసిస్తూ రెజ్లర్లు మళ్లీ నిరసన బాట పట్టారు.

ఎన్నికల ఫలితాల తొలి రోజే సాక్షి మాలిక్ ఆట నుంచి తప్పుకోగా నిన్న మరో కుస్తీ యోధుడు బజరంగ్ పునియా.. 'పద్మశ్రీ'ని ప్రభుత్వానికి తిరిగిచ్చేశాడు.

తాజాగా బజరంగ్ బాటలోనే మరో కుస్తీ యోధుడు వీరేందర్ సింగ్ కూడా ప్రభుత్వం తనకు అందజేసిన పద్మశ్రీని తిరిగిచ్చేందుకు సిద్ధమయ్యాడు. డెఫ్‌లింపిక్స్ (బధిరుల ఒలింపిక్స్) లో భారత్‌కు మూడు గోల్డ్ మెడల్స్ అందించిన వీరేందర్ శనివారం ఎక్స్ (ట్విటర్) వేదికగా ఈ విషయాన్ని వెల్లడించాడు.

ట్విటర్ వేదికగా వీరేందర్ సింగ్ స్పందిస్తూ 'నేను కూడా నా సోదరి, ఈ దేశ ఆడబిడ్డ కోసం నా పద్మశ్రీ అవార్డును తిరిగిచ్చేస్తా. గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారూ.. నేను మీ కూతురు, నా చెల్లెలు అయిన సాక్షి మాలిక్‌ను చూసి గర్విస్తున్నాను. కానీ ఈ దేశంలో దిగ్గజ ఆటగాళ్లు కూడా దీనిపై స్పందించాలి..' అని సచిన్ టెండూల్కర్, నీరజ్ చోప్రా లను కోరుతూ ట్వీట్ చేశాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**